
వరద నీటి మునకలో నరసరావుపేట పట్టణం (పాత చిత్రం)



నరసరావుపేటలో జమ్ముతో, వ్యర్థాలతో పూడిపోయిన ప్రధాన వరద నీటి కాలువలు



నరసరావుపేటలో ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్న మురుగు

పల్నాడు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లోని పురపాలక సంఘాల్లో వేసవి ప్రణాళికలను అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వర్షాకాలంలో ప్రజలకు వరద నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి. వర్షాలు కురవక ముందే పురపాలక సంఘాలలో ముంపు నివారణకు అవసరమైన పనులు పూర్తి చేయాలి. భారీ వర్షాలు కురిస్తే పల్లపు ప్రాంతాలు ముంపుకు గురవ్వకుండా వరద నీటి, ప్రధాన మురుగు కాలువల్లో పూడిక తీత చేపట్టాలి. గతంలో ఏఏ ప్రాంతాలు వరదనీటితో ముంపుకు గురయ్యాయో గుర్తించి ఆయా ప్రాంతాల్లో వరద నీటి కాలువలను అభివృద్ధి చేయాలి. వర్షాలు కురిస్తే ఈ పనులు చేపట్టేందుకు వీలుండదు. అయినా ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు.

మేల్కోకుంటే.. మునకే!

- వర్షాకాలం ముందస్తు చర్యలు శూన్యం
- పూడి పోయిన వరద నీటి కాలువలు
- పూడిక తీతకు నోచుకోని వైనం
- భారీ వర్షం కురిస్తే పల్లపు ప్రాంతాలు మునకే
- చోద్యం చూస్తున్న మునిసిపల్ అధికారులు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

భారీ వర్షాలు కురిస్తే ఉమ్మడి జిల్లాల్లోని పట్టణాల్లో పల్లపు ప్రాంతాలు ఏటా ముంపుకు గురవుతున్నాయి. వర్షాకాలం ముందస్తు పనులు చేపట్టడాన్ని పురపాలకులు విస్మరిస్తున్నారు. భారీ వర్షాలు కురిస్తే పల్లపు ప్రాంతాలు ముంపునకు గురయ్యే ప్రమాదం పొంచి ఉంది. గత అనుభవాలను పరిశీలనలోకి తీసుకొని వరద నీరు గృహాల్లోకి ప్రవేశించ కుండా పూర్తిస్థాయి చర్యలు మునిసిపాలిటీల్లో చేపట్టాల్సి ఉంది. ఈ దిశగా మునిసిపల్ అధికారులు స్పందించటం లేదు. వర్షా కాలం తరుముకొస్తున్నా పురపాలకులు మాత్రం మొద్దు నిద్ర వీడటం లేదు. ప్రతి మునిసిపాలిటీలో ఉన్న వరద నీటి కాలువలు, ప్రధాన మురుగు కాలువల్లో వర్షా కాలానికి ముందుగా అభివృద్ధి చేయాల్సి ఉంది. పూడిపోయిన కాలువలను పునరుద్ధరించాలి. వరద నీరు సులువుగా కాలువల్లో ప్రవహించే విధంగా చర్యలు చేపట్టాలి. ప్రధాన మురుగు కాలువల్లో ప్రారంభం నుంచి చివరి వరకు పూడిక తీయాలి. వరద నీటి కాలువల్లో పెరిగిన జమ్ము, నాచు తొలగించాలి. కాలువల్లో నీటి ప్రవాహానికి అడ్డు లేకుండా కాలువలను అభివృద్ధి చేయాలి. ఇందు కోసం మునిసిపాలిటీలు ప్రత్యేక నిధులు కేటాయించాలి. వేసవి కాలం ముగియ బోతున్నా సదరు పనులు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

పురపాలకుల్లో చలనం లేదు..

జూన్ మొదటి వారంలో వర్షాలు కురుస్తుంటాయని తెలిసినా పురపాలకుల్లో చలనం లేదు. ఇంజనీరింగ్, ప్రణాళికా, పారిశుధ్య విభాగాల అధికారులు కమిటీగా ఏర్పడి సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉంది. కాలువలపై ఉన్న ఆక్రమణలు తొలగించి నీటి ప్రవాహానికి అడ్డు లేకుండా చర్యలు తీసుకోవాలి. సదరు విభాగాల అధికారులు వరద నీటి కాలువల్లో పూడిక తీత పనులు, పగిలి పోయిన కట్టడాల పునరుద్ధరణ చేపట్టేందుకు ఇంకా మునిసిపాలిటీలలో సమాయత్తం కాకపోవటం గమనార్హం. ఈ ఏడాదైనా ఈ పరిస్థితుల నుంచి పేదలను గట్టెక్కించేందుకు ఇప్పటికైనా వర్షాకాలం ముందస్తు పనులు చేపట్టే అంశంపై ఏ విధంగా స్పందిస్తారో చూడాలి. నగర పంచాయతీలు, ఏ ఒక్క మునిసిపాల్టీలో కూడా ఈ పనులు చేపట్టలేదు. వర్షాకాలం ముందస్తు చర్యలు చేపట్టేందుకు అధికారులు ఇప్పటికైనా స్పందించాలి. వర్షాలు కురిసే సమయంలో పనులు చేసే పరిస్థితి ఉండదు.

వెంటాడుతున్న నిధుల కొరత...

మునిసిపాల్టీల్లో నిధుల కొరత వెంటాడుతోంది. ప్రభుత్వం నుంచి నిధులు రావడంలేదు. ఉద్యోగుల జీతాల చెల్లింపు కటకటలాడుతోంది. ఎన్నికల నేపథ్యంలో పన్ను వసూళ్లు పూర్తి స్థాయిలో జరగలేదు. ప్రభుత్వం వరుసగా నాలుగేళ్లు పన్ను పెంచడంతో కొత్త ప్రభుత్వం వస్తే పెంచిన పన్నులు తగ్గిస్తారన్న భావనతో పన్నులు చెల్లించేందుకు పురాల పౌరులు ముందుకు రాలేదు. దీంతో మునిసిపాల్టీల ఖజానాలు నిండుకున్నాయి. దీంతో వర్షాకాలం మందుస్తు చర్యలు తీసుకోవడంలో అలసత్వం నెలకొంది. కాంట్రాక్టర్లకు చేసిన పనులకు బిల్లులు చెల్లించలేదు. దీంతో సదరు పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు సిద్ధంగా లేరు. ఈ నేపథ్యంలో వరద నీటి కాలువల్లో పూడికతీత చేపట్టడం లేదు.

మురుగు కాల్వలను కబ్జా చేశారు..

వరద నీటి కాలువలు మునిసిపాల్టీలలో ఆక్రమణలకు గురయ్యాయి. అధికారం అండతో కాలువలపై అక్రమ నిర్మాణాలు చేపట్టారు. ఏ ఒక్క మునిసిపాల్టీలో కూడా కాల్వలపై ఆక్రమణలు తొలగింపునకు ప్రయత్నాలు జరగడం లేదు. కాలువల కబ్జాదారులపై చర్యలు లేకపోవడంతో వారు రెచ్చిపోతున్నారు. మునిసిపాల్టీల రికార్డుల్లో నమోదైన ప్రకారం కాలువల విస్తీర్ణం లేదు. భారీ షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్వాహకులు వారి షాపుల ముందు ఉన్న కాలువలపై ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేస్తూ వాటిని కబ్జా చేస్తున్నారు. చర్యలు తీసుకోవాల్సిన ప్రణాళికా విభాగాలు చోద్యం చూస్తున్నాయి. ఆక్రమణలతో కాలువలు కుంచించుకు పొయ్యాయి. దీంతో భారీ వర్షాలు కురిస్తే వరద నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. పల్లపు ప్రాంతాల్లోని గృహాలు ముంపునకు గురవుతున్నాయి. వరద నీటి కాలువలను పునరుద్ధరించకుంటే వర్షాలు కురిస్తే పల్లపు ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ముంపు కష్టాలు తప్పవు.


కారంపూడిలో నిర్మానుష్యంగా ఉన్న ప్రధాన రహదారి, మూతపడ్డ దుకాణాలు


మాచర్ల పార్కు సెంటర్లో దుకాణాలను మూసివేయిస్తున్న పోలీసులు


మాచర్ల : నెహ్రూనగర్‌లో ముళ్ల కంచె ఏర్పాటుచేసి బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు


పిన్నెల్లిలో వైసీపీ నేత ఇంట్లో లభ్యమైన పెట్రోలు బాంబులు



ముప్పాళ్ల: మాదల వైసీపీ నాయకుడు గుంటూరు సైదా నివాసంలో సోదాలు జరుపుతున్న సత్తెనపల్లి రూరల్ సీఐ రాంబాబు, ఎస్ఐ హాజరత్తయ్య. ఆయన ఇంట్లో దొరికిన పెట్రో బాంబులు

పల్నాట.. పోలీసుల పహారా

- జిల్లాలో కొనసాగుతున్న 144 సెక్షన్
- నిర్మానుష్యంగా వీధులు.. దుకాణాల మూత
- ఎక్కడికక్కడ పోలీసు పికెట్లు.. ఇళ్లల్లో తనిఖీలు
- వైసీపీ నేతల ఇళ్లల్లో పెట్రో బాంబులు స్వాధీనం
- నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు

మాచర్లటౌన్, కారంపూడి, ముప్పాళ్ల, మాచవరం, పిడుగురాళ్ల, మే 16: పోలింగ్ అనంతరం చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. చిన్న అలికిడి అయినా భీతిల్లిపోతున్నారు. పట్టణాలు, పల్లెలు పోలీసు పహారా మధ్య ఉన్నాయి. జిల్లా అంతటా 144 సెక్షన్ గురువారం కూడా కొనసాగింది. దుకాణాలను పోలీసులు తెరవనీయలేదు. దీంతో జిల్లా అంతటా అప్రకటిత కర్ఫ్యూ అమలవుతుంది. పట్టణాలతో పాటు పల్లెల్లోనూ వీధులు జనసంచారం లేకపోవడంతో నిర్మానుష్యంగా మారాయి. రెండు రోజులుగా ఎటువంటి అల్లర్లు జరగలేదు. అయినా ఇరువర్గాల వారు ఏ సమయంలోనైనా దాడులకు పాల్పడే అవకాశం ఉందని భావించిన పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు తీసుకున్నారు. అనుమానితుల గృహాల్లో సోదాలతో పాటు ఎక్కడికక్కడ పికెట్లు ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తులను ప్రశ్నిస్తున్నారు. అదనపు బలగాలతో పికెట్లు కొనసాగుతున్నాయి. మాచర్లలో బందోబస్తు నిమిత్తం తమిళనాడు నుంచి 110 మందితో కూడిన పోలీసు బలగాలను గురువారం మాచర్లకి రప్పించారు. పట్టణంలో ఏఎస్పీ నాగేశ్వర రావు, డీఎస్పీలు ఐదుగురు, సీఐలు ఏడుగురు, ఎస్ఐలు 22 మంది, ఏఎస్ఐలు నలుగురు, హెడ్ కానిస్టేబుళ్లు 11, పోలీసు కానిస్టేబుళ్లు 40, హోంగార్డులు 101, ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులు 77 మంది, సీఐఎస్ఎఫ్ 90 మంది, ఏపీఎస్‌పీ 21 మంది బందోబస్తు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలోని మొత్తం ఐదు మండలాల్లో సుమారు 1000 మంది పోలీసు బలగాలు మోహరించాయి.

పిన్నెల్లి, మాదలలో పెట్రో బాంబులు స్వాధీనం

వైసీపీ నేతల ఇళ్లల్లో పెట్రో బాంబులు, కత్తులు, రాళ్లు, ఖాళీ బీరుసీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరికొన్ని చోట్ల కూడా బాంబులు ఉండే అవకాశం ఉందని గ్రామస్థులు చెబుతున్నారు. వైసీపీ నాయకులు ఆధిపత్యం కోసం టీడీపీ వారిని భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నంలోనే ఈ పెట్రోలు బాంబులు, మారణాయుధాలు సిద్ధం చేసుకున్నట్లు అటు పోలీసులతో పాటు ఇటు సామాన్య ప్రజలు భావిస్తున్నారు. ముందస్తు సమాచారంతో పోలీసులు బుధవారం రాత్రి మాచవరం మండలం పిన్నెల్లి గ్రామంలో ఇంటింటా సోదాలు చేపట్టారు. ఈ క్రమంలో వైసీపీ నాయకులైన చింతపల్లి పెద్దసైదా, చింతపల్లి నన్నే గృహాల్లో పెట్రో బాంబులు బయటపడ్డాయి. టీడీపీ నాయకులైన షేక్ జానీబాష ఇంటిపైన గులకరాళ్లను పోలీసులు గుర్తించారు. దీంతో పోలీసులు వైసీపీకి చెందిన ముగ్గుర్ని, టీడీపీకి చెందిన ముగ్గుర్ని బుధవారం రాత్రే అదుపులోకి తీసుకున్నారు. ముప్పాళ్ల మండలం మాదలలో పోలీసు తనిఖీల్లో వైసీపీ నాయకుడు గుంటూరు సైదా ఇంట్లోని బాత్‌రూంలో 29 పెట్రోల్ బాంబులను గుర్తించారు. సత్తెనపల్లి రూరల్ సీఐ రాంబాబు, ఎస్ఐ హజరత్తయ్య గురువారం వీటిని స్వాధీనం చేసుకున్నారు. ఎస్పీ బిందుమాధవ్ మాచర్లలో తిష్ట వేసి పోలీసు బృందాలకు సూచనలు చేస్తున్నారు. రింగురోడ్డు, పురపాలక సంఘం కార్యాలయం ప్రధాన రహదారి, నెహ్రూనగర్‌లలో ముళ్ల కంచెలు వేసి వాహనాలను తనిఖీ చేస్తున్నారు.

నిందితుల కోసం గాలింపు..

మంగళవారం కారంపూడిలో సీఐ నారాయణ స్వామిపై దాడి చేసిన వైసీపీ గూండాల కోసం పోలీసులు ప్రత్యేక బలగాలను దింపి గాలింపు చర్యలు చేపట్టారు. మండలంలోని ప్రతి గ్రామంలో సోదాలు చేస్తున్నారు. దీంతో దాడులకు పాల్పడిన రౌడీ మూకలు గ్రామాల నుంచి పారిపోయారు. పోలింగ్ రోజు, మరుసటి రోజు జరిగిన ఘర్షణ, విధ్వంసాలకు పాల్పడిన వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. నిందితులను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి మాచర్ల పట్టణంతోపాటు గ్రామాలను జల్లెడ పడుతున్నారు.

ప్రజలు విలవిల

మంగళవారం నాటి సంఘటనలతో జిల్లా అంతటా 144 సెక్షన్ కొనసాగుతుంది. దీంతో పోలీసులు దుకాణాలను తెరవనీయడం లేదు. రెండు రోజులుగా బయటకు అడుగు పెట్టేందుకు ప్రజలు భీతిల్లిపోతున్నారు. నిత్యావసరాలకు, తాగునీటికి సైతం విలవిల్లాడుతున్నారు. బయటకు వెళ్లి ఏం తెచ్చుకోవాలన్నా భయంతో ఉన్నారు. ఉదయం 7 నుంచి 9 గంటల వరకు చిన్న చిన్న వ్యాపారులపై ఆంక్షలు సడలించినా పూర్తిస్థాయిలో నిత్యావసర వస్తువులు అందడం లేదు. ఇదే అదునుగా వ్యాపారులు అధిక రేట్లకు అమ్ముతున్నారు. 144 సెక్షన్ ఇంకెంత కాలం కొనసాగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

సీఎంవోకు పిన్నెల్లి సోదరులు..

తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డిలు గురువారం పోలీసు ఎస్కార్ట్‌తో వెళ్లారు. శుక్రవారం విదేశాలకు వెళ్లనుండడంతో జగన్‌ను కలిసేందుకు సోదరులిద్దరూ వెళ్లారు.


శివశంకర్ లోతేటి

8 మందిపై వేటు

- అడ్డగోలు అధికారులపై ఈసీ కొరడా
- కలెక్టర్ బదిలీ.. ఎస్పీ సహా ఆరుగురి సస్పెన్షన్
- ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు ఫలితం
- ఈ స్థాయిలో చర్యలు ఇదే ప్రథమం.. ఉలిక్కిపడిన యంత్రాంగం


ఎస్పీ బిందుమాధవ్


నరసరావుపేట డీఎస్పీ వీఎస్ఎన్ వర్మ


గురజాల డీఎస్పీ ఏ పల్లపురాజు


సీఐ కే ప్రభాకరరావు


సీఐ ఈ బాల నాగిరెడ్డి


కారంపూడి ఎస్ఐ రామాంజనేయులు


విజయపురి సౌత్ ఎస్ఐ డీవీ కొండారెడ్డి

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఎలా ఉంటాయో ఎన్నికల కమిషన్ రుచి చూపించింది. అడ్డగోలుగా వ్యవహరించిన అధికారులపై కొరడా ఝుళిపించింది. కలెక్టర్ శివశంకర్‌ను బదిలీ చేయగా ఎస్పీ బిందుమాధవ్‌తో పాటు ఇద్దరు డీఎస్పీలు, ఇద్దరు ఎస్పీ సీఐలు, ఇద్దరు ఎస్ఐలను సస్పెండ్ చేస్తూ గురువారం రాత్రి ఎన్నికల సంఘం ఉత్తర్వులను విడుదల చేసింది. ఈసీ వేటు పడిన వారిలో గురజాల, నరసరావుపేట డీఎస్పీలు పల్లపరాజు, వీఎస్ఎన్ వర్మ, డీఎస్పీ సీఐలు ప్రభాకరరావు, బాలనాగిరెడ్డి, కారంపూడి, నాగార్జునసాగర్ ఎస్ఐలు రాంజనేయులు, కొండారెడ్డి ఉన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఒకేసారి ఇంతమందిపై చర్యలు తీసుకోవడం ఇదే ప్రథమం. ఎన్నికల కమిషన్ జిల్లా అధికారులపై తీసుకున్న చర్యలు సంచలనం కలిగించాయి.

ఈసీ ఆదేశించినా అలసత్వం..

రాష్ట్రంలో అత్యంత సమస్యాత్మక నియోజకవర్గాలను గుర్తించి అక్కడ తీసుకోవాల్సిన చర్యలపై ఎన్నికల సంఘం పోలింగ్‌కు ముందే నిర్దేశించింది. వాటిలో పల్నాడు జిల్లా పరిధిలోనే నాలుగు నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ నియోజకవర్గాల్లో ఎటువంటి చర్యలు తీసుకోవాలో గతంలోనే ఎన్నికల సంఘం సూచించింది. పోలింగ్ రోజున అరాచకాలు రాజ్యమేలుతాయని ముందుగానే కమిషన్ హెచ్చరించింది. అయినా జిల్లా ఎన్నికల యంత్రాంగం అలసత్వాన్ని వీడలేదు. అరాచకాలు జరగకుండా అడ్డుకోవడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారు. ఇందుకు తగిన మూల్యం అధికారులు చెల్లించుకున్నారు. మాచర్ల, గురజాల, నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాలో గత ఎన్నికల్లో ఎన్నడూ లేని విధంగా అరాచక శక్తులు రెచ్చిపోయి, భారీగా విధ్వంసాలు సృష్టించాయి. టీడీపీ ఏజెంట్లపై దాడులు, మాచర్ల టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డిపై హత్యాయత్నం, పదుల సంఖ్యలో కార్ల ధ్వంసం, కార్ల దహనం, ఐదు పోలింగ్ బూత్‌లలో ఈవీఎంల ధ్వంసం, పెట్రో బాంబులతో దాడులు ఇలా అనేక సంఘటనలు చోటుచేసుకున్నాయి. పోలీసు నిఘా వ్యవస్థ కూడా అరాచకాలకు సంబంధించి ముందస్తు సమాచారం సేకరించడంలో విఫలమైంది. ముందు నుంచి ప్రతిపక్షాలు అనుమానించిన విధంగానే విధ్వంసాలు జరిగాయి. పల్నాడులోని పరిస్థితులపై ఆంధ్రజ్యోతిలో పలు కథనాల రూపంలో హెచ్చరించినా అధికారుల్లో చలనం లేదు. యంత్రాంగం నిర్లక్ష్యం ఫలితంగా పోలింగ్ తర్వాత కూడా అరాచకాలు రాజ్యమేలాయి. వందల సంఖ్యలో వైసీపీ మూకలు ఇనుప రాడ్లతో రోడ్డెక్కినా పోలీసులు నిరోధించలేకపోయారు. కారంపూడి విధ్వంసంలో పిన్నెల్లి వెంట్రామిరెడ్డి స్వయంగా పాల్గొన్నారు. దాడుల్లో వందల సంఖ్యలోనే గాయపడ్డారు. కారంపూడిలో ఏకంగా సీఐపైనే పిన్నెల్లి గ్యాంగ్ దాడి చేసి గాయపరిచింది. ఈ ఎన్నికల్లో పెట్రో బాంబులను వినియోగించారు.

రూ.5 కోట్లకు డీల్..

ఎన్నికల నిర్వహణలో అధికార పార్టీ అభ్యర్థులకు సహకరించేలా రూ.5 కోట్లకు డీల్ జరిగినట్లు విశ్వసనీయ సమాచారం. ఎన్నికల కోడ్ అమల్లోకి రాకముందే వైసీపీకి అనుకూలంగా పనిచేసేలా అధికారులను నియమించేందుకు డీల్ చేసుకున్నట్లు సమాచారం. బొప్పూడి వద్ద జరిగిన ప్రధాన మోదీ సభకు భద్రత కల్పించడంలో విఫలమవడంతో అప్పటి ఎస్పీ రవిశంకర్‌రెడ్డిని బదిలీ చేశారు. అయితే అంతకముందే మాచర్లతో పాటు పలు నియోజకవర్గాలో అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించేలా కొందరూ పోలీసు అధికారులను నియమించినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. ఈ ప్రచారాన్ని బలపరుస్తూ ఆ తర్వాత కూడా జిల్లాలో యథేచ్ఛగా దాడులు, దౌర్జన్యాలు కొనసాగాయి. పోలింగ్ రోజు, ఆ తర్వాత రోజు అవి తారాస్థాయికి చేరాయి. ఈ పరిస్థితులను ఉపేక్షించిన ఎన్నికల సంఘం ఏకంగా డీజీపీ, సీఎస్‌లను వివరణ కోరి మరీ తాజాగా అధికారులపై చర్యలు తీసుకుంది. కోడ్ వచ్చిన తర్వాత నుంచి జిల్లాలో ఇప్పటి వరకు కలెక్టర్, ఇద్దరు ఎస్పీలు సహా ఇద్దరు డీఎస్పీలు, నలుగురు సీఐలు, ఇద్దరు ఎస్ఐలపై ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించింది. ఈ చర్యలతోనైనా ఎన్నికల యంత్రాంగంలో మార్పు వస్తుందో లేదో చూడాలి. కొత్త కలెక్టర్‌ను నియమించే వరకు జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ ఇన్‌చార్జి కలెక్టర్‌గా, ఇన్‌చార్జి ఎస్పీగా ఏఎస్పీ పీ రాఘవేంద్రరావు వ్యవహరించనున్నారు.

సైన్స్ విద్యార్థుల కోసం

టెన్త్, ఇంటర్ తరవాత What Next

దిక్సూచి DIKSUCHI

(నిన్నటి పేజీ తరువాయి)



ఫిషరీస్

సైన్స్, ఆర్ట్స్, బిజినెస్‌ను ఒక్కచోట చేరిస్తే అది ఫిషరీస్‌గా చెప్పవచ్చు. ప్రపంచంలో మత్స్య సంపదను ఎక్కువగా ఉత్పత్తి చేస్తున్న మూడో అతిపెద్ద దేశం భారత్. మన దేశానికి 7500 కిలోమీటర్ల విశాలమైన సముద్ర తీరం ఉంది. దీనితోపాటు దేశంలో కూడా అపారమైన నీటి వనరులు ఉన్నాయి. వీటన్నింటి కారణంగా ఈ రంగంలో అవకాశాలు విస్తారంగా కనిపిస్తాయి. ఫిషరీస్ రంగంలో ఉద్యోగాల విషయానికి వస్తే ఫామ్ మేనేజర్లు, హేచరీ మేనేజ్‌మెంట్, పోస్ట్ హార్వెస్ట్ మేనేజ్‌మెంట్ - ప్రాసెసింగ్, ఫిషరీ ఇన్‌స్పెక్టర్, ఫిషరీ వర్కర్ తదితరాలు ప్రధానంగా ఉంటాయి. ఫిషరీ రంగంలోని టెక్నికల్ ఫీల్డ్‌లోకి వెళ్లాలనుకునేవారు బైపీసీతో ఇంటర్ పూర్తిచేసి ఉండాలి. తెలుగు రాష్ట్రాల్లో ఏపీకి సంబంధించి ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ యూనివర్సిటీ ఉంది. నెల్లూరు జిల్లా ముత్తుకూరులో ఉన్న ఫిషరీష్ కాలేజీకి ఎంతో చరిత్ర ఉంది.

తెలంగాణలోని పీవీనరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ పరిధిలో కూడా ఒక కాలేజీ ఉంది.

డెయిరీ టెక్నాలజీ

భారత దేశంలో ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తున్న రంగాల్లో డెయిరీ ఒకటి. ప్రపంచ పశు సంపదలో భారత్ వాటా ఎక్కువే. మన దేశానికి విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించిపెడుతున్న రంగాల్లో డెయిరీ కూడా ఒకటి. అయితే ఈ రంగం ఇప్పటికీ సంప్రదాయ వ్యక్తుల చేతుల్లోనే ఉంది. చైనా, మెక్సికో లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు కూడా ఇందులో దూసుకుపోతుంటే మనం మాత్రం కొంత వెనకబడి ఉన్నామని చెప్పుకోక తప్పదు. మన దేశంలోని కొన్ని సంస్థలు డెయిరీ టెక్నాలజీలో కోర్సులను అందిస్తున్నాయి. చాలావాటిలో చేరడానికి ఇంటర్ పూర్తి చేసినవారు అర్హులు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఏపీ- తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ, తెలంగాణ - హైదరాబాద్ (రాజేంద్రనగర్)లోని పీవీ నరసింహారావు తెలంగాణ స్టేట్ వెటర్నరీ యూనివర్సిటీ డైరీ టెక్నాలజీలో కోర్సులను ఆఫర్ చేస్తున్నాయి.

హెల్త్‌కేర్ ఇండస్ట్రీ



ఇంటర్ బైపీసీతో పూర్తి చేసినవారు ఎంబిబిఎస్ కోర్సులో చేరవచ్చు. సుప్రీంకోర్టు ఉత్తర్వులు, కేంద్రప్రభుత్వ ఆదేశాల మేరకు మెడిసిన్, డెంటల్ కోర్సుల్లో చేరాలంటే 'నీట్' ర్యాంకు తప్పనిసరి. నాలుగున్నర సంవత్సరాల ఎంబిబిఎస్ కోర్సు మూడు ఫేజులు, తొమ్మిది సెమిస్టర్లుగా ఉంటుంది. సాధారణంగా ఒక్కో సెమిస్టరుకు 120 వర్కింగ్ డేస్ గ్యాప్ ఉంటుంది. ఎంబిబిఎస్ పూర్తిచేసిన ప్రతీ విద్యార్థి 12 నెలల ఇంటర్న్‌షిప్‌నకు వెళ్లాల్సి ఉంటుంది. ప్రధానంగా ఈ కింది రకాల మెడిసిన్ శాఖలు ఉంటాయి.

- మెడిసిన్(అల్లోపతి) అండ్ డెంటిస్ట్రీ
- హోమియోపతి
- ఆయుర్వేద
- యునాని
- నేచురోపతి

ఈ కోర్సులను అందించే సంస్థల వివరాలు వెబ్‌పేజీలో...

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/KN1r9lc లో చదవండి.

- ఆంధ్రజ్యోతి ఎడ్యుకేషన్ డెస్క్

(ఎంపిక చేసిన కొన్ని కాలేజీల లిస్టును మాత్రమే ఇక్కడ ప్రచురించాం. పూర్తి వివరాల కోసం గూగుల్ సెర్చ్ చేయగలరు.)

ఫార్మసిస్టులు

టెన్త్, ఇంటర్ అర్హతలతో ఫార్మసీలో డిప్లొమా, డిగ్రీ, పీజీ కోర్సులు చేయవచ్చు. భారతదేశంలో ఫార్మసీ ఇండస్ట్రీ వంద సంవత్సరాల పురాతనమైనది. దేశవ్యాప్తంగా 25,000కు మించి మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్లు ఉన్నాయి. వీటిలో ఐదోవంతు బల్క్ డ్రగ్ యూనిట్లే. ఎంపిసి లేదా బైపీసీతో ఇంటర్ పూర్తిచేసినవారు నాలుగు సంవత్సరాల బ్యాచిలర్ ఆఫ్ ఫార్మసీ(బిఫార్మసీ) కోర్సులో చేరడానికి అర్హులు. స్వయం ఉపాధి కోసం మెడికల్ షాపుల నిర్వహణ లేదా ఆస్పత్రుల్లో ఫార్మసిస్టుల ఉద్యోగాల అర్హతల కోసం రెండు సంవత్సరాల డిప్లొమా ఇన్ ఫార్మసీ కోర్సు చేయొచ్చు. బిఫార్మసీ చేసినవారు మాస్టర్స్ ఇన్ ఫార్మసీ కోర్సు చేయొచ్చు.

అగ్రికల్చర్, సంబంధిత రంగాలు

వ్యవసాయానికి సంబంధించిన డిగ్రీ కోర్సుల్లో చేరాలంటే కనీసం 50 శాతం మార్కులతో బైపీసీ పూర్తిచేయాలి. అగ్రికల్చర్ అలాగే సంబంధిత ఇతర కోర్సులను తెలుగు రాష్ట్రాల్లోని సంబంధిత యూనివర్సిటీలు అందిస్తున్నాయి.

- అగ్రికల్చర్, హార్టికల్చర్
- ఎన్విరాన్‌మెంట్ - పౌల్ట్రీ ఫార్మింగ్
- ఫారెస్ట్రీ అండ్ వైల్డ్ లైఫ్
- రూరల్ అండ్ మేనేజ్‌మెంట్
- వెటర్నరీ సైన్స్

ఫ్లోరీ కల్చర్

కమర్షియల్‌గా పూల సాగు చేయడమే ఫ్లోరికల్చర్. తెగులును తట్టుకునే లా, ఎక్కువ పూలు పూసేలా మొక్కలను తయారు చేయడమే ఫ్లోరికల్చరిస్టుల పని. హార్టికల్చర్‌లో భాగంగా ఉన్న ఇది తరవాతి కాలంలో ప్రత్యేక విభాగంగా మారింది. బీఎస్సీ హార్టికల్చర్/అగ్రికల్చర్‌ను మన దేశంలో చాలా సంస్థలు అందిస్తున్నాయి. ఎంసెట్‌లో మెరిట్ ద్వారా మన రెండు రాష్ట్రాల్లో ఉమ్మడిగా ప్రవేశం పొందవచ్చు.

నవ్య | చిత్రజ్యోతి

థియేటర్ల బంద్ నిజం కాదు



రెండు తెలుగు రాష్ట్రాల్లో సింగిల్ స్క్రీన్ థియేటర్లను మూసివేస్తున్నారంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదని తెలుగు చలనచిత్ర పరిశ్రమలోని అపెక్స్ బాడీలు తెలుగు ఫిల్మ్ ఛాంబర్, తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్, తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి, తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ గురువారం స్పష్టం చేశాయి. ఈ మేరకు ఆ సంస్థలు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. థియేటర్లను మూసి వేస్తున్నట్లు ఒక సంఘం నిర్ణయం తీసుకుందంటూ వస్తున్న వార్తలను ఆ సంస్థలు ఖండించాయి. 'ఇప్పటివరకూ థియేటర్ల యజమానులు కానీ, వారికి సంబంధించిన సంఘాలు గానీ మాకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదు. ఇదంతా అబద్ధపు ప్రచారం మాత్రమే' అని స్పష్టం చేశాయి. 'కొన్నాళ్లుగా వసూళ్లు తక్కువ రావడం వల్ల కొంతమంది థియేటర్ల యజమానులు వ్యక్తిగతంగా నిర్ణయం తీసుకుని ఉండవచ్చు, అపెక్స్ బాడీలకు దీంతో సంబంధం లేదు' అని పేర్కొన్నాయి. సింగిల్ స్క్రీన్ థియేటర్లను మూసివెయ్యాలనే నిర్ణయం తీసుకునే ముందు ఎగ్జిబిటర్లు తమను సంప్రదించలేదని ఫిల్మ్ ఛాంబర్ తెలిపింది.



కేన్స్‌కు ఐశ్వర్య కళ

ప్రతిష్ఠాత్మక 77వ కేన్స్ చలనచిత్రోత్సవాల్లో బాలీవుడ్ నటి, మాజీ ప్రపంచసుందరి ఐశ్వర్యారాయ్ బచ్చన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గురువారం ఆమె రెడ్‌కార్పెట్‌పై నడిచారు. బ్లాక్ అండ్ వైట్ దుస్తుల్లో చిరునవ్వులు చిందిస్తూ వేడుకకు ప్రత్యేక కళ తెచ్చారు. ఫ్రాన్స్‌లో జరుగుతోన్న ఈ వేడుకల్లో ఐశ్వర్యతో పాటు కియారా అద్వాణీ, శోభితా ధూళిపాళ, అదితీరావ్ హైదరీ పాల్గొన్నారు.

చేతికి కట్టుతో...



ఐశ్వర్యారాయ్ బచ్చన్ కేన్స్ చలనచిత్రోత్సవంలో మరోసారి మెరవబోతున్నారు. గురువారం కూతురు ఆరాధ్యతో కలసి ఈ వేడుకల్లో పాల్గొనేందుకు బయల్దేరివెళ్లారు. తల్లీ కూతుళ్లు ఇద్దరూ గురువారం ముంబై ఎయిర్‌పోర్ట్‌లో కనిపించారు. చేతికి గాయం అయినప్పుడు ధరించే కట్టుతో ఐశ్వర్య కనిపించారు. దీంతో రెడ్‌కార్పెట్‌పై ఆమె ప్రదర్శనపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/HPclzIT లో చదవండి.

పెద్ద హిట్ అవుతుంది

'ఈ సినిమాకు అరుణ్, నాగ బలం. నేను ఇంతవరకూ దర్శకుల్ని పరిచయం చేశాను. తొలిసారిగా నాగను నిర్మాతగా ఇంట్రడ్యూస్ చేస్తున్నాను. ట్రైలర్ చూస్తే టీమ్ పడిన కష్టం తెలుస్తుంది. ఇది న్యూ ఏజ్ లవ్ స్టోరీ అవుతుంది. ఈ నెల 25న వస్తున్న మా సినిమా పెద్ద హిట్ అవుతుందని ఆశిస్తున్నా' అన్నారు దిల్ రాజు. ఆశిష్, వైష్ణవి చైతన్య జంటగా నటించిన హారర్ థ్రిల్లర్ 'లవ్ మీ' ట్రైలర్‌ను గురువారం విడుదల చేసిన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. శిరిష్ సమర్పణలో హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి ఈ సినిమాను నిర్మించారు.



దర్శకుడు అరుణ్ భీమవరపు మాట్లాడుతూ 'యుద్ధం చేయడం కంటే ప్రేమించడానికి గట్స్ కావాలి. మనిషి ప్రేమను పొందడమే కష్టం అనుకుంటే దెయ్యాన్ని ప్రేమించడం ఇంకెంత కష్టమో ఆలోచించండి. ఆశిష్ ఈ పాత్రను అద్భుతంగా పోషించాడు. గంగాదేవిలాంటి పాత్రను వైష్ణవి చేశారు. ఈ ప్రపంచాన్ని ప్రేమే నడిపిస్తోంది. 'వై' అనే క్వశ్చన్ లేకుండా 'వావ్' అనుకుని ఈ సినిమాను చూసి ఎంజాయ్ చేయండి' అన్నారు.

'ఇంత మంచి సినిమా చేసే అవకాశం కల్పించిన దర్శకనిర్మాతలకు కృతజ్ఞతలు. మా సినిమాతో మళ్లీ థియేటర్లు కళకళలాడతాయి' అన్నారు ఆశిష్. ఈ చిత్రంలో డిఫరెంట్‌గా, టఫ్‌గా ఉండే పాత్రను పోషించానని వైష్ణవి చైతన్య చెప్పారు.



చల్లావారిపాలెంలోని కేంద్రం వద్ద హాల్ టిక్కెట్లు తనిఖీ చేస్తున్న సిబ్బంది

ఏపీ ఈఏపీ సెట్ పరీక్షలు ప్రారంభం

- తొలి రెండు రోజులు అగ్రికల్చరల్, ఫార్మసీ పరీక్ష
- 18 నుంచి ఇంజనీరింగ్ స్ట్రీమ్ విద్యార్థులకు

గుంటూరు(విద్య), మే 16: ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చరల్ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్, అగ్రి కల్చరల్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్టు గురువారం జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైంది. కంప్యూటర్ బేస్డ్ విధానంలో ఈ పరీక్ష నిర్వహించనున్నారు. ఇందుకోసం అగ్రికల్చరల్, ఫార్మసీ విద్యార్థుల కోసం 9 కేంద్రాలు, ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం 23 కేంద్రాలు ఉమ్మడి జిల్లాలో ఏర్పాటు జేఎన్‌టీయూ(కాకినాడ) ఏర్పాటు చేసింది. ఆయా కోర్సుల్లో ప్రవేశంకోసం దాదాపు 17వేల మందికి పైగా హాజరుకానున్నారు. ఈనెల 16, 17 తేదీల్లో అగ్రికల్చరల్, ఫార్మసీ విద్యార్థులకు 18 నుంచి 23వ తేదీ వరకు ఇంజనీరింగ్ స్ట్రీమ్ విద్యార్థులకు పరీక్ష నిర్వహించనున్నారు.

దళిత సర్పంచ్ ఇంటిపై వైసీపీ మూక దాడి

- ప్రచార వాహనం ఆటో అద్దాలు పగులకొట్టి ధ్వంసం



ధ్వంస మైన ఆటో

బెల్లంకొండ, మే 16 : మండల కేంద్రమైన బెల్లంకొండ దళిత సర్పంచ్ ఇంటి పై వైసీపీ నేతలు దాడికి యత్నించారు. ఆ సమయంలో బెల్లంకొండ సర్పంచ్ జ్యోతి సముద్రం ఇంటిలో లేక పోవటంతో బయట ఉన్న ప్రచార వాహనం ఆటో అద్దాలను పగలగొట్టి ధ్వంసం చేశారు. ఆ సమయంలో చుట్టు పక్కలవారు వైసీపీ నాయకులను అడ్డుకొని పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చే లోపే ఆటో అద్దాలను పూర్తిగా ధ్వంసం చేశారు. ఈ ఘటనపై సర్పంచ్ జ్యోతిసముద్రం మాట్లాడుతూ బెల్లంకొండ మండలంలో రౌడీ రాజకీయాన్ని ప్రోత్సహిస్తున్న వైసీపీ పెద్దలు ఇప్పటికైనా తమ పద్దతులు మార్చుకోవాలన్నారు. ప్రశాంతంగా ఉండే పల్లెల్లో రౌడీ రాజకీయాలు రెచ్చగొడితే తాము చూస్తూ ఊరుకోమని, తాము తిరగబడితే పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలని హెచ్చరించారు. దళితుల ఎదుగుదలను ఓర్వలేకనే వైసీపీ నాయకులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. అనంతరం నిందితుడిని మహిళలు పట్టుకొని పోలీసులకు అప్పగించారు.

విధుల భారం

- విధుల బడలికతోనే ఎన్నికల సిబ్బంది
- 36 గంటలపాటు నిర్విరామంగా విధులు
- చెల్లింపుల్లో పక్షపాత వైఖరి



ఎన్నికలకు ముందు రోజు విధుల్లో తలమునకలైన సిబ్బంది (ఫైల్)

గుంటూరు(విద్య),మే16: ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బందికి ఈసారి అధికారులు చుక్కలు చూపించారు. ఉమ్మడి జిల్లాలోని 17 అసెంబ్లీ, మూడు పార్లమెంట్ నియోజకవర్గాల ఎన్నికల కోసం దాదాపు 15 వేల మందికిపైగా సిబ్బందికి ఎన్నికల సంఘం విధులు కేటాయించింది. ఇందులో టీచర్లు, లెక్చరర్లుకు పీవో, అసిస్టెంట్ పీవో విధులు కేటాయించగా, ఇతర సిబ్బందికి వోపీవో బాధ్యతలు అప్పగించారు. ఇక ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, పారిశుధ్య సిబ్బంది, ఆశావర్కర్లతో పాటు అనేక మందిని రిజర్వు సిబ్బందికి విధులు కేటాయించారు. ఈనెల 13న జరిగి ఎన్నికల ఒకరోజు ముందే పంపిణీ కేంద్రాల నుంచి ఈవీఎంలు, ఇతర సామగ్రి తీసుకుని తమకు కేటాయించిన బూత్‌లకు సిబ్బంది వెళ్ళారు. అప్పటి నుంచి వారు తీవ్రస్థాయిలో ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. కొన్నిచోట్ల పోలింగ్ రాత్రి వరకు కొనసాగింది. సామగ్రిని తిరిగి స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించడానికి 13వ తేదీ అర్ధరాత్రి వరకు పట్టింది. ఇక ఎన్నికల చెల్లింపులు ఇతర లాంఛనాలు పూర్తయ్యేసరికి 14వ తేదీ ఉదయం అయింది. అంటే దాదాపు 36 గంటల పాటు ఎన్నికల విధుల్లో సిబ్బంది పాల్గొన్నారు. దీంతో వయసు ఎక్కువ ఉన్న సిబ్బంది అనేక మంది తీవ్ర ఒత్తిడికి, బడలికకు గురయ్యారు. అనేక మందికి ఆరోగ్య సమస్యలు ఉండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పోలింగ్‌లో పాల్గొన్న సిబ్బంది కనీస మౌలిక వసతులు కల్పించ లేదనే ఆరోపణలు ఉన్నాయి. అనేక ప్రాంతాల్లో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ న్నారు.

గుంటూరులోని ఏసీ కళాశాలలో రిజర్వు సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రానికి ఆదివారం గుంటూరు నగరంతోపాటు జిల్లాలో బాపట్ల, పొన్నూరు, తాడికొండ తదితర ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో రిజర్వు సిబ్బందిని ఆర్వో రప్పించారు. టీచర్లతోపాటు అంగన్‌వాడీ టీచర్లు, ఇతర శాఖల సిబ్బంది ఉన్నారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో అరకొరగా భోజనం పెట్టి వారి పట్టించుకోవడం మరిచిపోయారు. దాదాపు 400 మందికిపైగా ఉన్న రిజర్వు సిబ్బంది సాయంత్రం వరకు కనీసం మంచినీరు కూడా లేకుండా కేంద్రంలో ఎదురు చూడాల్సి వచ్చింది. అనేక కేంద్రాల్లో సాయంత్రం 5 గంటలకే రిజర్వు సిబ్బందిని ఇంటికి పంపి మరుసటిరోజు అవసరాన్ని బట్టి విధులు కేటాయిస్తాని చెప్పారు. అయితే ఏసీ కళాశాలలో మాత్రం రాత్రి 8 గంటలైనా సిబ్బంది డ్యూటీలు కేటాయించ లేదు. తీరా రాత్రి 8.30 వచ్చిన ఎన్నికల అధికారులు మీరు ఇప్పుడు ఇంటివెళ్ళి మరలా ఉదయం 6 గంటల కల్లా రావాలని హుకుం జారీ చేశారని సిబ్బంది వాపోయారు. దీంతో సిబ్బంది తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం చేశారు.

సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బందికి చెల్లించే రెమ్యూనరేషన్ చెల్లింపులో తీవ్రస్థాయిలో తేడాలు ఉంటున్నాయని సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ఒక నియోజక వర్గంలో సిబ్బందికి చెల్లించిన రెమ్యూరేషన్‌లో మరో నియోజక వర్గంలో సిబ్బందికి చెల్లించిన రెమ్యూరేషన్‌లో తేడాలపై తీవ్ర స్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజక వర్గాల్లో పీవో, పీఈవోలకు రూ.2050, వోపీవోలకు రూ.750 చెల్లించారు. అదే విధంగా తాడికొండ, పొన్నూరు, పత్తిపాడు, తెనాలి నియోజక వర్గాల్లో పాల్గొన్న పీవో, ఏపీవోలకు రూ.1750, వోపీవోలకు రూ.500 చెల్లించారు. దీంతో పీవో, ఏపీవో స్థాయిలో చెల్లింపుల విషయంలో రూ.300, వోపీవో స్థాయిలో చెల్లింపుల విషయంలో రూ.250 వరకు తేడాలు ఉన్నాయని ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బంది వాపోతున్నారు. ఉమ్మడి జిల్లాలో అనేక నియోజక వర్గాల్లో ఇదే విధంగా తేడాలు ఉన్నాయని ఎన్నికల సిబ్బంది వాపోతున్నారు.

తీవ్ర ఒత్తిడిలో విధుల్లో పాల్గొన్నా..

ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బంది పోలింగ్‌కు ఒకరోజు ముందే కేంద్రాలకు చేరుకున్నారు. పోలింగ్ ముగిసిన తరువాత ఎన్నికల సమాగ్రి స్ట్రాంగ్ రూమ్‌లో అప్పగించే వరకు విధుల్లో కొనసాగారు. దీంతో ప్రతిస్థాయిలోనూ తీవ్ర ఒత్తిడితో పని చేశామని చెబుతున్నారు. తీరా తాము పడిన శ్రమకు ప్రతిఫలం లేకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో దాదాపు 15 వేల మందికి పైగా సిబ్బంది నేరుగా ఎన్నికల విధుల్లో పాల్గొనగా, పరోక్షంగా మరో 5వేల మంది విధుల్లో పాల్గొన్నారని ఉపాధ్యాయ సంఘాల నాయకులు చెబుతున్నారు. ఇలా చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించిన వారిపట్ల పక్షపాత వైఖరి తగదని, అందరికి ఒకే స్థాయిలో చెల్లంపులు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

జంగాపై జగన్ అక్కసు

- అర్ధరాత్రి వేళ అనర్హత వేటు
- వివరణ తీసుకోకుండానే బీసీ నేతపై కక్షసాధింపు
- భగ్గుమంటున్న యాదవ సామాజిక వర్గం



జంగా కృష్ణ మూర్తి

గుంటూరు, మే 16(ఆంధ్రజ్యోతి): వైసీపీ ఎమ్మెల్సీగా ఉన్న గురజాల నియోజకవర్గ నేత జంగా కృష్ణమూర్తిపై సీఎం జగన్‌రెడ్డి కక్ష తీర్చుకున్నారు. బుధవారం అర్ధరాత్రి ఆయన ఎమ్మెల్సీ పదవిపై అనర్హత వేటు వేయించారు. ఎన్నికలు ముగిసిన వెంటనే బీసీ సామాజికవర్గ నేతపై జగన్ కక్ష సాధిం పునకు పాల్పడటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కనీసం వివరణ కూడా తీసుకోకుం డానే తనను పదవి నుంచి తప్పించారని జంగా కృష్ణమూర్తి గురువారం ఆరోపించారు. జంగా విషయంలో వైసీపీ అధిష్టానం, ముఖ్యమంత్రి జగన్ తీసుకున్న చర్యపై యాదవ సామాజిక వర్గం భగ్గుమంటోంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని యాదవ సామాజిక వర్గంలో జంగా కృష్ణమూర్తికి ప్రత్యేకమైన స్థానముంది. 1999కి ముందు ఆయన తెలుగుదేశం పార్టీ ట్రేడ్ యూనియన్ నాయకునిగా కొనసాగారు. గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే సీటు ఇచ్చేందుకు కాంగ్రెస్ అధిష్టానం మొగ్గు చూపటంతో ఆ పార్టీలో చేరారు. వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2009 ఎన్నికల్లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గురజాల సీటును డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లకు కేటాయిం చినప్పటికీ జంగా ఆ కుటుంబానికి విధేయుడుగానే కొనసాగుతూ వచ్చారు. రాజశేఖర్‌రెడ్డి మరణాంతరం జంగా కృష్ణమూర్తి జగన్ వెన్నంటే వున్నారు. వైసీపీలో చేరటానికి చాలామంది తటపటాయిస్తున్న రోజుల్లో అందరికంటే ముందు ఆ పార్టీ లో చేరారు. జగన్మోహన్ రెడ్డి ఓదార్పు యాత్రలో ఆయన వెన్నంటే వున్నారు. వైసీపీ బీసీ రాష్ట్ర అధ్యక్షుడు పదవిని తీసుకుని జగన్ కోసం రాష్ట్రంలో తీవ్రంగా పర్యటించారు. బీసీ సామాజిక వర్గాలను ఏకతాటి పైకి తీసుకువచ్చి వైసీపీకి ఓట్లు వేయించారు. చివరకు జంగా ఆరోగ్యం బాగాలేని పరిస్థితిలో కూడా జగన్ కోసం అహర్నిశలు శ్రమించారు.

ఆయన పదవి కోసం పాదయాత్ర..

రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జంగా కృష్ణమూర్తి జగన్ కోసం సాహసోపేతమైన కార్యాన్ని చేశారు. జగన్మోహన్ రెడ్డికి ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్‌చేస్తూ గురజాల నుంచి హైదరాబాదు వరకు పాదయాత్ర చేశారు. ఈ వ్యవహారం అప్పట్లో రాజకీయ సంచలనం సృష్టించింది. నాటి ముఖ్యమంత్రి రోశయ్య కూడా జగన్ కోసం కృష్ణమూర్తి పాదయాత్ర చేశారన్న నెపంతో ఆయనపై కినుక వహించారు. 2014 ఎన్నికల్లో జగన్ నేను ముఖ్యమంత్రి కావాలా.. నీకు గురజాల ఎమ్మెల్యే సీటు కావాలా అని అడిగితే.. మీరు ముఖ్యమంత్రి అయితే చాలు అంటూ ఎమ్మెల్యే బరిలో నుంచి తప్పుకొన్నారు. జంగా సీటు త్యాగంతో గురజాలలో అడుగుపెట్టిన కాసు మహేష్‌రెడ్డి ఆయన్ను చాలా అవమానిస్తూ వచ్చారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టినప్పటికీ పెద్దగా ప్రయోజనం లేకుండా పోయింది. గురజాల నియోజకవర్గంలోని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పార్టీలో సీనియర్ నాయకుడుగా ఉన్న ఎమ్మెల్సీ జంగాను అడుగడుగునా ఇబ్బందులు పెడుతూ వచ్చారు. చివరకు ఆయనతో సన్నిహిత సంబంధాలు ఉన్న సొంత పార్టీ నేతలపై కూడా కక్ష సాధింపులకు పాల్పడ్డారు. ఒకానొక దశలో కాసు మహేష్ రెడ్డి జంగా కృష్ణమూర్తికి మధ్య యుద్ధ వాతావరణం ఏర్పడింది. నియోజకవర్గంలో జరుగుతున్న అవమానాలను జంగా పలుమార్లు పార్టీ ముఖ్య నేతలు దృష్టికి తీసుకువెళ్లారు. అయినా ఎవరూ పెద్దగా స్పందించక పోగా చూద్దాం అంటూ వాయిదాలు వేస్తూవచ్చారు. సీఎం జగన్మోహన్ రెడ్డితో కూడా జంగా నియోజకవర్గంలో జరుగుతున్న విషయాలపై చర్చించారు. తనకోసం ఎంతో కష్టపడిన జంగాకు అడుగడుగునా అవమానాలు ఎదురవుతున్నా జగన్మోహన్‌రెడ్డి కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవు. దాంతో మహేష్ రెడ్డి జంగా వ్యవహారంలో మరింత దూకుడుగా ప్రవర్తించి పార్టీ నుంచి బయటకు వెళ్ళేటట్లు చేశారు.

డీఆర్ఎం రోడ్డులో ఆర్‌యూబీ మూసివేత

గుంటూరు, మే16(ఆంధ్రజ్యోతి): డీఆర్‌ఎం రోడ్డు నుంచి నల్లపాడు పాలిటెక్నిక్ కళాశాలవైపు దారిలోవున్న అర్‌యూబీని నెల రోజులపాటు మూసివేస్తున్నట్లు గుంటూరు రైల్వే డివిజనల్ మేనేజర్ ఎం రామకృష్ణ తెలిపారు. ఈ నెల 19 నుంచి జూన్ 18 వరకు బ్రిడ్జి సీసీ రోడ్డు అప్రోచ్‌ల రిపేర్ల నిమిత్తం ట్రాఫిక్‌ని మళ్లిస్తున్నట్లు పేర్కొన్నారు. దీని దృష్ట్యా ట్రాఫిక్‌ని ఎల్‌సీ నెంబరు. 6, 311 మీదగా మళ్లిస్తున్నామని, వాహనదారులు గమనించాలని కోరారు.

హతుడు నెల్లూరు వాసి

- పోలీసుల అదుపులో ప్రధాన నిందితుడు?

బాపట్ల, మే 16: పోలీసు కార్యాలయాల సముదాయానికి కూతవేటు దూరంలో బాపట్ల పాతబస్టాండ్ దగ్గర నడిరోడ్డుపై ఓ యువకుడిని అతి కిరాతకంగా, విచక్షణా రహితంగా కారుతో గుద్దించి కత్తులతో ఇష్టానుసారంగా నరికి హత్య చేసిన ఘటన బుధవారం రాత్రి జరిగింది. హతుడి వివరాలకోసం పోలీసులు చుట్టుపక్కల దుకాణాలలో సీసీకెమెరాల ఫుటేజ్‌లు పరిశీలించిన ఫలితం లేక పోయింది. దీంతో చుట్టుపక్కల పోలీసుస్టేషన్‌లకు సమాచారం ఇచ్చి వాహనాలు తనిఖీ చేయమని డీఎస్పీ మురళీకృష్ణ ఆదేశించారు. స్టూవర్టుపురం పోలీసుస్టేషన్ చెక్‌పోస్ట్ దగ్గర విస్తృత తనిఖీలు చేపట్టగా కారులో నుంచి రక్తపు మరకలతో ఓ వ్యక్తి బయటకు దూకి పొలాలలో గుండగా పరిగెత్తే ప్రయత్నం చేశాడు. కారులో ఉన్న మరికొందర ఆపకుండా చెక్‌పోస్ట్ గేట్‌లను సినీఫక్కీలో ఢీకొట్టుకుంటూ వెళ్ళిపోయారు. పొలాల్లో పరిగెత్తుతున్న ప్రధాన నింధితుడిని ఎట్టకేలకు పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం. మృతుడు నెల్లూరులోని పెన్నానది ఒడ్డున వైకుంఠపురంకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతుడు తల్లి అక్కడ రోజువారి తాపీవర్కర్‌గా పనిచేస్తుంది. మృతుడు తండ్రి జయపాల్ టీ మాస్టర్‌గా పనిచేస్తూ బాపట్ల పట్టణంలోని మరియరాణి కాలనీలో ఉంటున్నాడు. గతంలో మృతుడు ప్రశాంత్ నెల్లూరు దగ్గర ఓ వ్యక్తిని దారుణంగా హత్యచేశాడు. ఈ ఘటనలో జైలుకెళ్ళిన ప్రశాంత్ ఇటీవల బెయిల్‌పై వచ్చాడు. హత్యకు గురైన వ్యక్తి బంధువులు ప్రశాంత్‌ను చంపుతారనే భయంతో తల్లి ఇంట్లో నుంచి బయటకు రాకుండా చూచుకుంటున్నది. కాగా తండ్రిని చూచేందుకు బాపట్ల వచ్చిన ప్రశాంత్ బుధవారం రాత్రి పాతబస్టాండ్‌లోని ఓ బార్‌లో మద్యం తాగి వెళుతుండగా అతని స్నేహితుని ద్వారా సమాచారం తెలుసుకున్న నెల్లూరుకు చెందిన వ్యక్తులు కారులో వెంబడిస్తూ అవకాశం చూచుకొని పాతబస్టాండ్ దగ్గర కారుతో ఢీకొట్టి కత్తులతో నరికి చంపి పరారయ్యారు. చివరకు స్టూవర్టుపురం పోలీసుస్టేషన్ దగ్గర ప్రధాన నిందితుడు పోలీసులకు పట్టుబడినట్లు తెలిసింది. కాగా ఈ విషయమై పట్టణ సీఐ యు.శ్రీనివాసులను వివరణ కోరగా రెండు రోజుల్లో పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. ప్రశాంత్ హత్యకు గురైనట్లు తెలుసుకున్న తల్లిదండ్రులు, బంధువులు గురువారం బాపట్ల ఏరియా వైద్యశాలకు చేరుకున్నారు.

చెల్లని చెక్కు కేసులో జైలు

నరసరావుపేట లీగల్, మే 16: చెల్లని చెక్కు కేసులో నేరం రుజువవ్వటంతో నిందితురాలికి ఏడాది జైలు శిక్ష, నష్ట పరిహారం చెల్లించేలా న్యాయాధికారి గురువారం తీర్పు వెలువరించారు వివరాల్లోకి వెళితే.. చిలకలూరిపేటలోని గుర్రాల చావిడి ప్రాంతానికి చెందిన షేక్ నాగుర్‌బీ 2020 అక్టోబరు 10న పట్టణంలోని బరంపేటకు చెందిన గట్టినేని చంద్రమౌళి వద్ద రూ.5 లక్షలు అప్పుగా తీసుకుంది. ఇందుకు గాను రూ.6.50 లక్షలకు చెక్కు ఇచ్చింది. ఫిర్యాది చంద్రమౌళి సదరు చెక్కును తన బ్యాంక్ ఖాతాలో వసూలుకు వేసుకున్నాడు. అది చెల్లలేదు. విచారణలో నేరం రుజువవ్వటంతో పై విధంగా కోర్టు తీర్పు వెలువడింది. ఆమెకు ఏడాది జైలు శిక్ష, రూ 7.50 లక్షలు ఫిర్యాదికి నష్ట పరిహారం చెల్లించేలా స్థానిక మొదటి అదనపు జూనియర్ సివిల్ న్యాయాధికారి ప్రవల్లిక గురువారం తీర్పు వెలువరించారు.



మాట్లాడుతున్న పాపారావు, జాస్తి వీరాంజనేయులు

రూ.998.84 కోట్లు ఏమయ్యాయి?

- సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షుడే పాపారావు

గుంటూరు సిటీ, మే 16: కేంద్ర ప్రభుత్వం నెలన్నర క్రితం పంచాయతీలకు విడుదల చేసిన రూ.998.84 కోట్లు ఏమయ్యాయని ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిలకలపూడి పాపారావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం బ్రాడీపేటలోని సర్పంచుల జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఖజానాలో నిధులుంటే ఎందుకు పంచాయతీల ఖాతాలో జమ చేయటం లేదు అని ప్రశ్నించారు. ఆర్థికశాఖ అధికారులను అడిగితే టోకెన్లను క్లియర్ చేయాల్సి ఉన్నదని చెబుతున్నారని అన్నారు. వేసవిలో కనీసం మంచినీరు కూడా గ్రామాల్లో అందించలేని దుస్థితి లో సర్పంచ్‌లు ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ జాస్తి వీరంజనేయులు మాట్లాడుతూ కేంద్రం ఇచ్చిన నిధులు పక్కదారి పట్టించి స్థానిక సంస్థలను ఇబ్బందులపాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వానికి గడచిన ఎన్నికల్లో ప్రజలు బాగానే బుద్ధి చెప్పి, ఇంటికి సాగనంపుతున్నారని అన్నారు. తాగేందుకు నీళ్ల లేక ఖాళీ బిందెలతోటి ప్రజలు నిరసన ప్రదర్శన చేస్తూ ఉంటే రాష్ట్ర ఆర్థికశాఖ కార్యదర్శి సత్యనారాయణ నిమ్మకు నీరెత్తినట్లు చూస్తూ కూర్చోవడం దుర్మార్గం అని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సర్పంచులు చందు వెంకట సాంబశివరావు, నల్లపాటి లలిత కుమారి, కొర్రపాటి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల అల్లర్లపై కేసులు నమోదు

క్రోసూరు, మే 16: క్రోసూరు మండలంలో ఎన్నికల సందర్భంగా మే 13వ తేదీన జరిగిన గొడవలకు గాను ఐదు కేసులు నమోదు చేసినట్టు పెదకూరపాడు సీఐ మంగారావు తెలియ జేశారు. మండలంలోని దొడ్లేరులో టీడీపీ, వైసీపీ కార్యకర్తలు ఒకరిపై ఒకరు పలుమార్లు బాహాబాహీకి దిగారు. ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు రెండు కేసులు నమోదు చేసినట్టు చెప్పారు. ఎర్రబాలెంలో జరిగిన వైసీపీ దాడుల్లో టీడీపీ మద్దతుదారులు ఇద్దరికి గాయాలయ్యాయి. మంగళవారం రాత్రి క్రోసూరులో టీడీపీ నేత కంభంపాటి రాము, కంభంపాటి బాబులపై వైసీపీ శ్రేణులు దాడులు చేశాయి. ఈ ఘటనలో కూడా వైసీపీకి చెందిన కొందరిపై కేసులు నమోదు చేసినట్టు తెలియజేశారు. మరికొంత మందిని స్టేషన్‌కు పిలిపించి బైండోవర్ చేసినట్టు తెలిపారు.

పది కేసులు నమోదు ..

నరసరావుపేట లీగల్: ఈనెల 13న జరిగిన ఎన్నికల్లో అల్లర్లకు సంబంధించి పది కేసులు నమోదైనట్టు సంబంధిత అధికారులు తెలిపారు. రూరల్ పరిధిలో దొండపాడు గ్రామంలో ఒకటి, పమిడిపాడులో ఒకటి కేసులు నమోదయ్యాయని, టీడీపీకి చెందిన ఓ కారు ధ్వంస మైందని రూరల్ ఎస్ఐ ఎం రోశయ్య తెలిపారు. మొదటి పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తిపై టీడీపీ వర్గీయులు దాడి చేసినట్టు కేసు నమోదైందని సీఐ సీహెచ్ కృష్ణారెడ్డి తెలిపారు. రెండవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో టీడీపీ వారిపై మూడు కేసులు, వైసీపీ వారిపై రెండు కేసులు నమోదయ్యాయని రెండవ పట్టణ సీఐ ఏ భాస్కర్ తెలిపారు. రొంపిచర్ల పరిధిలో ఎన్నికల అల్లర్లకు సంబందించి రెండు కేసులు నమోదైనట్టు డీఎస్పీ వర్మ తెలిపారు. ఎన్నికల అల్లర్ల సంబందంగా మొత్తం ఏడు కార్లు ధ్వంసం అయినట్టు వర్మ తెలిపారు.

పెదఅగ్రహారంలో కేసు నమోదు

పిడుగురాళ్ల: సాధారణ ఎన్నికల రోజున పిడుగురాళ్ల మండల పెదఅగ్రహారం గ్రామంలో వైసీపీ, టీడీపీ వర్గీయుల మధ్య జరిగిన గొడవల్లో ఇరువర్గాలకు చెందిన 32 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రబ్బాని తెలిపారు.

21న అరుణాచలం గిరి ప్రదక్షిణకు

ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

గుంటూరు, మే 16: పౌర్ణమి సందర్భంగా ఈనెల 23న అరుణాచలంలో గిరి ప్రదక్షిణకు భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించినట్లు గుంటూరు-2 డిపో మేనేజర్ అబ్దుల్ సలాం గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుంటూరు ఎన్‌టీఆర్ బస్టాండ్ నుంచి 21న రాత్రి 9.15 గంటలకు బయల్దేరి 22వ తేదీన శ్రీకాళహస్తి, కాణిపాకం, శ్రీపురం గోల్డెన్ టెంపుల్ దర్శించుకొని అదే రోజు రాత్రి అక్కడే బస చేసి 23న పౌర్ణమి రోజున అరుణాచలంనకు చేరుకుంటుందన్నారు. అదే రోజు సాయంత్రం బయల్దేరి 24వ తేదీన ఉదయం 6.30 గంటలకు గుంటూరు బస్టాండ్‌కు చేరుకుంటుందన్నారు. 96164 బస్సు సర్వీస్ నెంబర్‌కు ఆన్‌లైన్‌లో రిజర్వేషన్ చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఒక్కో ఛార్జీ రూ.2420 మాత్రమేనని పేర్కొన్నారు. అదనపు సమాచారం కోసం 7382897459ను సంప్రదించాలని కోరారు.

టీడీపీ నేతల హౌస్ అరెస్టు



ఆనందబాబుకు నోటీసు అందిస్తున్న సీఐ

గుంటూరు, మే 16(ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు సహా పలువురు టీడీపీ నేతలను గురు వారం పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈనెల 13న ఎన్నికల సందర్భంగా, అనంతరం ఎన్నికలు ముగి సిన తర్వాత వైసీపీ మూక అల్లర్లు, దాడులు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న తరుణంలో వైసీపీ గూండాల దౌర్జన్యాలపై టీడీపీ బుధవారం ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో జిల్లా నుంచి మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, జూలకంటి బ్రహ్మారెడ్డితో పాటు పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య వున్నారు. వీరంతా గురువారం ఉదయం మాచర్ల వెళ్లవలసివుండగా వారిని ఎటూ కదలనీయ కుండా పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. బుధవారం అర్ధరాత్రి మంత్రి ఆనంద బాబు, జంగా కృష్ణమూర్తి, బ్రహ్మా రెడ్డి ఇళ్ల వద్దకు వచ్చి పోలీసులు మోహరిం చారు. ఆనందబాబుకు గురువారం ఉదయం సీఐ నోటీసులు అందజేశారు. ఈ నిర్బంధాలను టీడీపీ నేతలు ఖండించారు. తమ పార్టీ కార్యకర్తలపై దౌర్జన్యాలు, దోపి డీలు జరుగుతున్నా పట్టించుకోని పోలీసులు, తమను మాత్రం గృహ నిర్బంధంచేయడం దుర్మార్గమని, ప్రజాస్వామ్య విరుద్ధమని ఆనందబాబు, చిట్టాబత్తిన చిట్టిబాబు, మద్దిరాల మ్యాని విమర్శించారు.

పావలా సంక్షేమానికి ముప్పావలా వడ్డీ

- చెత్త పన్ను దగ్గర నుంచి కరెంటు బిల్లు వరకు బాదుడే బాదుడు
- 1612వ రోజుకు చేరుకున్న రైతుల ఆందోళనలు



వెంకటపాలెం శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

తుళ్లూరు, మే 16: వైఎస్ జగన్‌రెడ్డి పాలన ప్రజలకు పావలా సంక్షేమాన్నిచ్చి ముప్పావల వడ్డీ వసూలు చేసినట్టుందని రాజధాని అమరావతికి 33 వేల ఎకరాలు భూములచ్చిన రైతులు ఎద్దేవా చేశారు. బిల్డ్ అమరావతి సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు ధర్నా శిబిరాలు, ఇళ్ల వద్ద నుండి చేస్తున్న ఆందోళనలు గురువారం నాటికి 1612వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు ముసుగులో జగన్‌రెడ్డి ప్రజల నుంచి కోట్ల రూపాయలను కొల్లగొట్టాడని, ఓ వైపు ధరాల భారాలు, మరో వైపు పన్ను పోటు ప్రజల నడ్డివిరిచాయని అన్నారు. పేద వర్గాల అభ్యున్నతి మాటున ఆయా ప్రజలను అడ్డగోలుగా దోచుకున్నాడని మండిపడ్డారు. మూడు రాజధానులంటూ ఉన్న రాజధానిని లేకుండాచేసి లక్షల కోట్ల అమరావతి సంపదను ఆవిరి చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో ఓటర్లు పొటెత్తి మరీ ప్రభుత్వంపై తమ నిసనను తెలియజేశారని, ఈ దుర్మార్గ పాలన అంతమై త్వరలోనే కూటమి ప్రజా ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. అప్పుడు రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణంతో పాటు, పోలవరం ప్రాజెక్టు పనులు ప్రారంభమై పూర్తవుతాయని స్పష్టం చేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలిగించి బిల్డ్ అమరావతి, జై ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాలలో ఆందోళనలు కొనసాగాయి.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.40
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	158, 167,178
చికెన్ విత్ స్కిన్	306.00
చికెన్ స్కిన్ లెస్	316.00

ఆంధ్రజ్యోతి www.andhrajyothy.com

పల్నాడు వార్తలు

మాచర్ల ● గురజాల ● సత్తెనపల్లి ● పెదకూరపాడు

జూలకల్లు గ్రామ ఏరియల్ వ్యూ



బలైన.. బలగం

● రాజకీయ గొడవల్లో జ్వలించిన జూలకల్లు వ్యథ
● హత్యలు, అల్లర్లతో జైళ్ల పాలైన భర్తలు
● వ్యవసాయ కూలీలుగా మారిన భార్యలు
● తండ్రులు తిరిగి వచ్చే లోపు తలో దిక్కయిన పిల్లలు
● బాధిత కుటుంబాల్లో ఒక్కొక్కరిది ఒక్కో కథ

ఇదేలే తర తరాల చరితం.. జ్వలించే జీవితాల కథనం.. పగేమో ప్రాణమయ్యేనా.. ప్రేమలే దూరమయ్యేనా.. అన్నాడు సినీ కవి. ఎన్నికల తర్వాత పల్నాడులోని పల్లెటూళ్లలో ఆరని మారణ హోమానికి ఈ మాటలు దర్పణం పడుతున్నాయి. ప్రశాంతంగా ఉన్న పల్నాడులో రగిలిన రాజకీయ చిచ్చు ఊర్ల ను తగలబెట్టేస్తుంది. ఇది ఏ ఒక్క ఊరికో పరిమితం కాలేదు. చిన్నగా అంతటా వ్యాప్తి చెందుతోంది. బాధితులు, బాధ్యులు అందరూ ఇరుగు పొరుగు వారే. చిన్ననాటి నుంచి ఒక్క చోట పెరిగిన వారే. ఊరిలోని సరదాలు.. సంబరాల్లో పాలుపంచుకున్నవారే. బంతుల్లో ఒకరి పక్క ఒకరు కూర్చొని విందు ఆరగించినవారే. ఇప్పుడు వాళ్లే పాతవన్నీ మరచి ఒళ్ళు తూట్లు పడేలా కొట్టుకుంటున్నారు. తలలు పగులుతున్నా వెనక్కు తగ్గబోమంటున్నారు. రక్తం ఏరులై పారుతున్నా కరుణా కటాక్షం చూపమంటున్నారు. గొడవలకు కాళ్లు దువ్వు తున్న అన్నలారా ఈ కథనం ఒక్కసారి చదవండి.

గుంటూరు సిటీ, మే 16:

రాజకీయ కక్షతో రగిలి పోతున్న పల్నాడు పల్లెలను చూస్తుంటే ముప్పై ఐదేళ్ల ఏళ్ల క్రితం నాటి జూలకల్లు (పిడుగురాళ్ల మండలం) గుర్తుకొస్తుంది. సుమారు ఐదువేల మంది జనాభా ఉన్న చిన్న పల్లెటూరు. అందరూ చదవరులే. కులాలు అనేకమున్నా అందరిదీ ఒకే మాట. భిన్నత్వంలో ఏకత్వం వారి సొంతం. అంత మాత్రమే కాదు ఆ ఊరికి రాజకీయ చైతన్యం ఎక్కువ. విప్లవ భావాలు.. కమ్యూనిజం ఆనవాళ్లు. చిన్నా పెద్దా అన్న పట్టింపు పెద్దగా లేదు. నక్సల్బరీ యోధుడు చారు మజుందార్ మొట్టమొదట వచ్చిన ఆంధ్రాలోని పల్లెటూరది. పాడి పంటలు ఐశ్వర్యంతో తులతూగే వైభోగం. అక్కడ అప్పట్లో జరిగిన ఎన్నికల వల్ల చిన్న గొడవ జరిగింది. గొడవంతా మొదట ఒక సామాజిక వర్గానికి చెందినదే. అరుచుకున్నారు.. తిట్టుకున్నారు.. కొట్టుకున్నారు. అంతటితో ఆగిందిలే అనుకునే లోపు అది కాస్తా కులాల మధ్య కార్చిచ్చులా మారింది. చినికి చినికి గాలి వానలా మారి ఫ్యాక్షన్‌గా రూపాంతరం చెందింది. నువ్వా.. నేనా అనే వరకు వెళ్లిన ఆ గొడవల్లో సొంత అన్నలే చెల్లెళ్ల మాంగల్యాలను తెంపేశారు. తన మన తేడా లేకుండా హత్యలకు పాల్పడ్డారు. ఏ ఇంట చూసినా సౌభాగ్యం దూరమైన మహిళలే. ఆరోజు మొదలైన ఫ్యాక్షన్ చిచ్చు సుమారు రెండు దశాబ్దాల పాటు రగులుతూనే ఉంది. ఊర్లోని పురుషులందరిపై హత్య కేసులు నమోదయ్యాయి. పోలీసులు నిందితులను అరెస్టు చేసేందుకు ఊరి లోకి వచ్చారు. వారి నుంచి తప్పించుకునేందుకు పురుషులు భార్యా బిడ్డలను వదిలి సుదూర ప్రాంతాలకు వెళ్లిపోయారు. ఎక్కడున్నారో ఎవరికీ అంతు పట్టలేదు. హైదరాబాద్, ముంబై వంటి పట్టణాలకు వెళ్లి పొట్ట కూటికోసం ముప్పై ఎకరాల భూములున్న ఆసాములు సైతం రోజు వారీ కూలీలుగా మారారు. భార్యా బిడ్డలకు దూరమై నరకయాతన అనుభవించారు. గ్రామాల్లో ఉన్న పొలాలు కొన్ని ఏళ్ల పాటు సాగు చేసేవారు లేక బీడుగా మారిపోయాయి. వేలాది ఎకరాల కొద్ది పొలం సాగు చేసే నాథుడు లేక, పెట్టుబడి పెట్టే పరిస్థితులు లేక అడవులుగా మారింది. పచ్చని పంటలతో కళకళ లాడిన పల్లెటూరు కరువు బారిన పడింది. ఇళ్లలో ఉన్న మహిళలు కుటుంబ పోషణకర్తలుగా మారాల్సి వచ్చింది. అప్పటివరకు గడప దాటని మహిళలు పిల్లా పాపలతో వ్యవసాయ కూలీలుగా మారిపోయారు. కొంతమంది పాడినాధారం చేసుకుని బిడ్డలను బతికించుకున్నారు. మరి కొంతమంది పిల్లలతోనే వ్యవసాయం చేయించారు. కొద్ది రోజులకు ఇళ్లకు తిరిగివచ్చిన భర్తలను పోలీసులు అరెస్టు చేశారు. హత్య కేసులు ప్రత్యక్ష ప్రమేయం ఉన్న వారందరినీ జైలుకు పంపారు. ఈ కేసుల నుంచి బయట పడేందుకు రైతులు పొలాలను అతి తక్కువ ధరకు అమ్ముకున్నారు. అయినా శిక్షలు పడటంతో చాలామంది జీవిత ఖైదు అనుభవించారు.కొందరు జైలు లోనే మరణించారు. ఆనాడు నడికారు వయసులో ఉండి గొడవల్లో పాలు పొందిన వారు వృద్ధాప్యంలో బయటకు వచ్చారు. వాళ్ళు జైలు నుంచి బయటకు వచ్చేటప్పటికి పిల్లలు రెక్కలొచ్చిన పక్షుల్లా తలా ఒకచోటికి వెళ్లిపోయారు. చదువుకోవాల్సిన వయస్సులో కుటుంబ పోషణ భారం మీద పడటంతో కొందరు వ్యవసాయ దారులుగా, కొందరు కూలీలుగా స్థిరపడిపోయారు. తండ్రుల ఆవేశానికి పిల్లల తరం భయంకరమైన శిక్షణ అనుభవించింది. ఈనాటికీ నాటి చేదు గుర్తులు ఆ గ్రామంలో కనపడతాయి.

ప్రస్తుతం పల్నాడు పల్లెలను చూస్తుంటే చిద్రమైన జూలకల్లు జీవనచిత్రం కళ్ళ ముందు కనపడుతుంది.

మా ఊరు చాలా నష్టపోయింది...



పల్నాడులో రాజకీయ గొడవలు, ఫ్యాక్షన్ గొడవల వల్ల నష్టపోయిన గ్రామం ఏదైనా ఉందంటే అది మా ఊరే. ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి. పిల్లలు చేతికి రాకుండా పోయారు. చివరకు ఆడపిల్లలకు పెళ్లిళ్ల చేసే దిక్కు కూడా లేకుండా పోయింది. గొడవల్లో ఉన్నవాళ్ల ఆరోగ్యాలు పాడైపోయి, కేసుల చుట్టూ, పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరగలేక చాలామంది చనిపోయారు. మా ఊరు కథ విన్నాక అయినా రాజకీయ గొడవలకు స్వస్తి పలికితే మంచిది.

- బండ్ల వెంకటేశ్వర్లు, విశ్రాంత ఉపాధ్యాయుడు

ఆ రోజులు తలచుకుంటే వెన్నులో వణుకు



అప్పుడు వున్న పరిస్థితి మళ్ళీ ఎప్పుడూ రాకూడదు. చాలా భయంకరమైన రోజులవి. తలచుకుంటే వెన్నులో వణుకు పుడుతుంది. తన మన అన్న భేదం లేకుండా గొడవలు జరిగాయి. చాలా మంది నష్టపోయారు. ఊర్లు వదిలి వెళ్లిపోయారు. తండ్రి లేకపోతే ఇళ్లలో పరిస్థితి ఎలా ఉంటుంది? .భార్యలే పిల్లలని పోషించుకోవటానికి ఎన్నో పాట్లు పడ్డారు. మళ్ళీ అటువంటి దుర్దినాలు రాకూడదు.

- మన్నెం అంజిరెడ్డి, జూలకల్లు

మగవాళ్ళు అందరూ వెళ్లిపోయారు..



ఒక్కసారిగా గొడవలు జరగడం, దాడులు జరగడంతో పోలీసులు ఊరిలోకి వచ్చి పడ్డారు. మగవాళ్ళు అందరూ ఊరు వదిలి వెళ్లిపోయారు. మహిళలు, పిల్లలు మాత్రమే బిక్కుబిక్కుమంటూ గడపాల్సి వచ్చింది. చాలామందికి జైలు పడింది. పిల్లలు ఎటోళ్లు అటు అయ్యారు. మళ్ళీ గొడవలు జరగకూడదు. పోరు నష్టం అంటే ఏమిటో నేను కళ్లారా చూశా.

- నన్నెపోగు నాగేశ్వరరావు, జూలకల్లు



నియోజకవర్గ టీడీపీ నేతలతో మాట్లాడుతున్న భాష్యం ప్రవీణ్

సంయమనం పాటిద్దాం ..

● పెదకూరపాడు కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్
● పార్టీ శ్రేణులతో సమావేశం

పెదకూరపాడు, మే 16: పెదకూరపాడు నియోజకవర్గంలోని టీడీపీ, జన సేన, బీజేపీకి చెందిన నేతలు, కార్యకర్తలు, సానుభూతి పరులు సంయ మనం పాటించాలని పెదకూరపాడు నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ అన్నారు. గుంటూరులోని ప్రవీణ్ కార్యాలయంలో గురువారం పలువురి నేతలతో ఆయన మాట్లాడుతూ.. సార్వత్రిక ఎన్నికల అనంతరం నియోజక వర్గంలో పలుచోట్ల వైసీపీ శ్రేణులు కూటమి నేతలను, కార్యకర్తలను రెచ్చగొడుతున్నారని, వాటికి ఏమాత్రం తలొగ్గకుండా దూరంగా ఉండాలని ఆయన కోరారు. ఇప్పటికే టీడీపీ, జనసేన, బీజేపీలకు చెందిన ఎంతో మందిపై అక్రమంగా కేసులు పెట్టించారన్నారు. వైసీపీ అభ్యర్థి నంబూరు శంకరరావు తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, గ్రామాల్లో గొడవలకు తెర లేపింది శంకరరావు అనే విషయం ప్రజలందరికీ తెలుసని, తన పై ఆరోపణలు చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఓటమి ఖాయమని భావించే వైసీపీ నేతలు గొడవలు సృష్టిస్తున్నారని, అమాయకులపై కేసులు పెడుతున్నారని మండి పడ్డారు. సమావేశంలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు భాష్యం ఆంజనేయులు, పరుచూరి పూర్ణచంద్రరరావు, క్రాపా శ్రీను, నియోజక వర్గంలోని పలు గ్రామాలకు చెందిన టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.



మాదిపాడులో వైసీపీ దాడిలో గాయపడినవారిని పరామర్శిస్తున్న భాష్యం లావణ్య

ఓటమి భయంతోనే చిల్లర రాజకీయాలు

● భాష్యం ప్రవీణ్ సతీమణి లావణ్య
● వైసీపీ మూక దాడిలో గాయపడిన వారికి పరామర్శ

అచ్చంపేట, మే 16 : ఎన్నికల్లో ఓటమి తప్పదన్న భయంతోనే వైసీపీ అల్లర్లను రేపి చిల్లర రాజకీయాలకు తెర లేపిందని పెదకూరపాడు కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ సతీమణి భాష్యం లావణ్య అన్నారు. ఎన్నికల సందర్భంగా వైసీపీ మూకలదాడిలో గాయపడి చికిత్స పొందుతున్న అంబడిపూడి, కొత్తపల్లి, చింతపల్లి, మాదిపాడు గ్రామాలకు చెందిన టీడీపీ కార్యకర్తలను గురువారం ఆమె పరామర్శించారు. కొమ్మవరపు శివ ప్రసాదు, కొమ్మవరపు సాంబయ్య, కొమ్మవరపు శ్రీను, రంగిశెట్టి నవీన్, పేరుబోయిన పుల్లయ్య, గోపాలరావు, బత్తుల నరసింహారావులు వైసీపీ మూక దాడిలో గాయాలపాలై చికిత్స పొంది వారి ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటుండగా వారిని లావణ్య కలసి పరామర్శించియోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో భాష్యం లావణ్యతో పాటు దీప్తి, ప్రసాదు, నందిగం ఆశీర్వాదం, పాటిబండ్ల బాపిరెడ్డి, వెనిగండ్ల కోటయ్య, రాయిడి సాంబశివుడు, ఎస్‌కే కాసుల, కూకట్ల పల్లి అయ్యపరాజు, మచ్చా సూరయ్య, వీరాంజనేయులు తదితరులు ఉన్నారు.

ఐటీఐ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

మాచర్ల రూరల్, మే 16: ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ కళాశాలల్లో 2024-2025 మొదటి విడత అడ్మిషన్లకు దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కన్వీనర్, ఆర్‌ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్‌ఎస్‌వి ప్రసాద్‌బాబు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పదో తరగతి ఉత్తీర్ణత సాధించినా, ఫెయిలయిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తులను జూన్ 10వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా అందించాలని సూచించారు. విద్యార్థులు ఐటీఐ.ఏపి.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జూన్ 18 నుంచి 26వ తేదీలోపు ఒరిజనల్ సర్టిఫికెట్‌లతో కౌన్సిలింగ్‌కు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. మాచర్ల ఐటీఐ కళాశాలలో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, ఎలక్ట్రానిక్, మెకానిక్ వంటి రెండు సంవత్సరాల కోర్సులతో పాటు డీజిల్ మెకానిక్, ఒక సంవత్సరం వెల్డర్ కోర్సుల్లో ఖాళీలు ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



మాచర్ల పట్టణంలో డెంగీ దినోత్సవం సందర్భంగా ఆరోగ్య సిబ్బంది ర్యాలీ

ఘనంగా జాతీయ డెంగీ దినోత్సవం

● వివిధ ప్రాంతాల్లో అవగాహన ర్యాలీలు

మాచర్ల రూరల్, మే 16: జాతీయ డెంగీ దినోత్సవాన్ని గురువారం మాచర్ల పట్టణంలో సబ్ యూనిట్ ఆఫీసర్ లక్ష్మయ్య ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ జరిపారు. లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రజలంతా ఫ్రైడేను డ్రైడేగా పాటించాలని, రెండు వారాలకు మించి నీటి నిల్వలను ఉంచకూడదని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరూ దోమ తెరలను వాడాలని సూచించారు. కార్యక్రమంలో విజయపురి సౌత్ సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసరావు, హెల్త్ సూపర్‌వైజర్ నాగేశ్వర రావు, ఆర్‌ఎంపీ, ఆశా కార్యకర్తలు, మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

రాజుపాలెం: జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు గురువారం రాజుపాలెంలో ఆరోగ్య అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వహించారు. డాక్టర్ కృష్ణకుమార్ మాట్లాడుతూ డెంగీ వ్యాధి నివారణకు పోరాడదామని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, దోమ తెరలు వాడండి.. దోమకాటును నివారించండి అనే నినాదం ఇచ్చారు. గణపవరంలో కూడా ర్యాలీ నిర్వహించారు. సూపర్‌వైజర్ వెంకట జీవన వరప్రసాదరావు, రమాదేవి, శిరీషబాయి, శివ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



దాచేపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది

దాచేపల్లి: పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవడం ద్వారా రోగాలకు అడ్డుకట్ట వేయొచ్చని దాచేపల్లి పీహెచ్‌సీ వైద్యులు పీ. సుచరిత, కే.మధు తెలిపారు. గురువారం జాతీయ డెంగీ దినోత్సవాన్ని పురస్కరించుకొని దాచేపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం నేపథ్యంలో ముందస్తుగా ప్రజలు నీటి నిల్వలు లేకుండా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవడం, దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని సూచించారు. ఎవరైనా డెంగీ అనుమానిత జ్వర లక్షణాలు వున్నవారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూముల విషయంలో ఘర్షణ

● ఏడుగురికి గాయాలు .. ఆస్పత్రికి తరలింపు

రెంటచింతల, మే 16: ఆలయ భూముల సాగు విషయమై రెంటచింతల మండలం, పాలువాయి గ్రామంలో గురువారం జరిగిన ఘర్షణలో ఏడుగురికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని ఆలయాలకు సంబంధించిన భూములు సాగు చేసుకునే విషయంలో ఒకే సామాజికవర్గంకు చెందిన వారి మధ్యన వివాదం తలెత్తింది. ఈ ఘర్షణలో తురకా లింగమ్మ, వెంకటేశ్వర్లు, వేముల బాలయ్య, నాగరాజు, ప్రత్యర్థి వర్గంకు చెందిన దేరంగుల సాంబశివరావు, వీరస్వామి, శ్రీనులకు గాయాల య్యాయి. వీరిని 108 అంబులెన్స్ ద్వారా గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఎస్‌ఐ ఆంజనేయులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



గాయపడిన సిద్దయ్యను పరామర్శిస్తున్న మండల టీడీపీ నేతలు

టీడీపీ నేత సిద్దయ్యకు పరామర్శ

రెంటచింతల,16: ఎన్నికలకు ముందు రోజు వైసీపీ వర్గీయుల దాడిలో గాయపడిన సన్నెగంటి సిద్దయ్యను మండల టీడీపీ నేతలు గురువారం పరామర్శించారు. సిద్దయ్య కుడిచేయి వేలు విరగడంతో నరసరావుపేటలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.త్వరగా కోలుకోవాలని టీడీపీ నేతలు ఆకాంక్షించారు. సిద్దయ్యను పరామర్శించిన వారిలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గొంటు సుమంత్‌రెడ్డి, డీసీ మాజీ చైర్మన్ నల్లబిరుదు నరశింహారావు, బోడపాటి రామకృష్ణ, మెండెద్దు శౌరెడ్డి తదితరులు ఉన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

నకరికల్లు, మే 16 : స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో 18వ తేదీ ఉదయం 11 గంటలకు సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో డీ.జయమణి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీపీ మేచారపు అనురాధ అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, మండల కో-ఆప్షన్ సభ్యులు, జడ్పీటీసీ హాజరుకావాలని ఆమె కోరారు. మండల స్థాయి అధికారులు ఆయా శాఖల ప్రగతి నివేదికలతో తగు సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని జయమణి ఆదేశాలు జారీ చేశారు.



విరిగి ఒక పక్కకు ఒరిగిన విద్యుత్ స్తంభం

పొంచివున్న ప్రమాదం

● వాహనం ఢీకొనడంతో ఒరిగిన విద్యుత్ స్తంభం

మాచర్లటౌన్, మే 16: పట్టణంలోని నెహ్రూనగర్, చంద్రవంక బ్రిడ్జిపై ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభం గుర్తు తెలియని వాహనం ఢీకొని విరిగిపోయింది. ఆ మార్గం గుండా ప్రయాణాలు కొనసాగుతున్న వాహనాలకు, నడిచివెళ్తున్న పాదాచారులకు ప్రమాదంపొంచి ఉంది. వెంటనే అధికారులు స్పందించి విరిగిపోయిన స్తంభం స్థానంలో కొత్త స్తంభం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కొనసాగుతున్న 144 సెక్షన్

సత్తెనపల్లి, మే 16 : సత్తెనపల్లి పట్టణంలో గురువారమూ 144 సెక్షన్ కొనసాగింది. అన్ని వ్యాపారసంస్థలను మూసివేశారు. పట్టణంలోని అన్నివార్డుల్లో పోలీసులు పర్యటించి ప్రజలు ఎక్కడా గుమికూడకుండా చూశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ శ్రీనివాస రావు, ఎస్‌ఐ సంధ్యారాణిల ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

అచ్చంపేట: మండల కేంద్రమైన అచ్చంపేటలో 144 సెక్షన్ కొనసాగుతుంది. ప్రజలు నలుగురికి మించి గుమ్మికూడవద్దని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించరు.

పిడుగురాళ్ల: ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల దృష్ట్యా గురువారం కూడా గురజాల నియోజకవర్గ పరిధిలోని పిడుగురాళ్ల, దాచేపల్లి, గురజాల పట్టణాలలో 144 సెక్షన్ అమలులో వున్నట్లు పోలీసులు తెలిపారు. పట్టణంలో ఎటువంటి అలజడులు లేకుండా పోలీసులు ముందస్తు చర్యలో భాగంగా అన్ని పట్టణాలలో దుకాణాలు, వర్తక, వాణిజ్య సముధాయాలన్నీ మూసివేయించారు.

క్రోసూరు: ఎన్నిల అల్లర్ల నేపథ్యంలో కొనసాగుతున్న 144 సెక్షన్ మండల కేంద్రం క్రోసూరులో రెండవ రోజూ కొనసాగింది. మండలంలోని పెద్ద గ్రామాలైన దొడ్లేరు, మండల కేంద్రం క్రోసూరులో వ్యాపార సంస్థలన్నింటినీ మూసి వేశారు. రెండు గ్రామాల్లో కూడలి ప్రాంతాల్లో పోలీసు పికెట్లు ఏర్పాటు చేశారు. సివిల్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ పోలీసులు పలు సార్లు వీధుల్లో తిరుగుతూ పలు హెచ్చరికలు జారీ చేశారు. బంద్ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల నుంచి వ్యాపార కార్యకలాపాల కోసం మండల కేంద్రానికి వచ్చే చిరు వ్యాపారస్తులు ఇబ్బందులకు గురయ్యారు.

సామాజిక మాధ్యమాల్లో

అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు

దుర్గి, మే 16: నిరూపణ లేని అసత్య ప్రచారాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ కోటయ్య తెలిపారు. బుధవారం రాత్రి ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మండలంలోని జంగమహేశ్వరపాడు గ్రామంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ, వ్యక్తి మృతి అంటూ సోషల్ మీడియాలో వైరల్ అవడం బాధాకరమన్నారు. సమస్యాత్మక గ్రామాల్లో ఇలాంటి అసత్య ప్రచారాలు చేయడం సరైంది కాదన్నారు. అసత్య ప్రచారాలు సామాజిక మాధ్యమాల్లో పార్వర్డ్ చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ కోటయ్య తెలిపారు.

రెంటచింతల ఎస్‌ఐగా ఆంజనేయులు

రెంటచింతల, మే 16: రెంటచింతల ఎస్‌ఐగా ఆంజనేయులు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన నెల్లూరు నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు.శాంతిభద్రత పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు విధులు నిర్వహించిన నారాయణరెడ్డి సస్పెండ్‌కు గురైన విషయం తెలిసిందే.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

రాజుపాలెం, మే 16: రాజుపాలెం-బెల్లంకొండ రైల్వేస్టేషన్ సమీపంలో రైలు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం ఉదయం చోటు చేసుకుంది. రైల్వే ఎస్‌ఐ శంకరయ్య తెలిపిన వివరాల ప్రకారం మృతుడు రెంటచింతల మండలం తుమ్మకోట గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతదేహం వద్ద మృతుని ఆధార్‌కార్డు లభ్యమైనట్లు ఎస్‌ఐ శంకరయ్య తెలిపారు.

క్షయవ్యాధి నివారణకు

అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్

నకరికల్లు, మే 16: అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ వేయించు కోవటం ద్వారా క్షయ వ్యాధి రాకుండా నివారించు కోవచ్చునని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బీ.రవి తెలిపారు. గురువారం ఆయన మండలంలోని కుంకలగుంట, చల్లగుండ్ల గ్రామాల్లో అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ అమలు తీరును పరిశీలించినట్లు తెలిపారు. రొంపిచర్ల మండలం విప్పర్లలోను అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ అమలు తీరును పరిశీలించి తగు సూచనలు చేశారు. ఆరు రకాలైన అంశాలను పరిగణలోకి తీసుకొని వ్యాక్సినేషన్‌కు అర్హులైన వారిని గుర్తించి వారి ఆమోదంతో వ్యాక్సినేషన్ అందజేస్తున్నట్లు తెలిపారు. గురువారం రాష్ట్రంలోని 12 జిల్లాలో ఈ ప్రక్రియ అమలు జరుగు తుందన్నారు. ఇక నుంచి ప్రతి గురువారం ఈ వ్యాక్సినేషన్‌ను సంబంధిత కేంద్రాల్లో వేయనున్నట్లు తెలిపారు. 60 సంవత్సరాలకు పైబడి షుగర్ వ్యాధితో బాధ పడుతున్న వారికి, ఐదు సంవత్సరాల లోపు క్షయ వ్యాధికి గురైన వారికి, రెండు సంవత్సరాల లోపు క్షయ వ్యాధిగ్రస్తునితో కలసి నివశించిన వారికి, బాడీ మాస్ ఇండెక్స్ 18 లోపు ఉన్న వారికి, పొగ తాగు అలవాటు ఉన్న వారికి ఈ అడల్ట్ బీసీజీ టీకా ఇస్తున్నట్లు తెలిపారు. ఈ టీకా అత్యంత సురక్షితమైనదని వివరించారు. ఇప్పటికే గ్రామాల్లో సర్వే నిర్వహించి ఆరోగ్య కార్యకర్తలు అర్హులైన వారిని గుర్తించారన్నారు. ఈటీకా తీసుకోవటం ద్వారా భవిష్యత్‌లో క్షయవ్యాధి నుంచి రక్షణ పొందగలుతా రన్నారు. కార్యక్రమంలో కుంకలగుంట పీహెచ్‌సీ డాక్టర్ వెంకటేశ్వ రరావు, డాక్టర్ ఎం.పూజాశ్రీ, హెచ్‌వీ ప్రశాంతకుమారి, ఏఎన్‌ఎంలు అనురాధ, మేరీ నిర్మల, ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.



అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ అమలు తీరును పరిశీలిస్తున్న డీఎం హెచ్‌వో

పల్నాడు ఎన్నికల హింస వెనుక

వైసీపీ భారీ కుట్ర

● మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, మే 16: పల్నాడు ప్రాంతంలో ఎన్నిల అనంతరం జరుగుతున్న హింస వెనుక అధికార వైసీపీ భారీ కుట్ర ఉన్నట్టు మాజీ మంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. గురువారం పట్టణంలోని తన నివాస గృహంలో విలేకరులతో మాట్లాడుతూ సమస్యాత్మక ప్రాంతాల్లో వైసీపీ ఇలాంటి కుట్రలకు పాల్పడ వచ్చని, వారి చేతుల్లో పావులుగా మారి కొందరు పోలీసు అధికారులతో పెను ప్రమాదం పొంచి ఉందని తాము మొదటి నుంచి వాపోతున్నామని, అప్పుడే పట్టించుకొని ఉంటే పరిస్థితి ఇంతవరకు వచ్చేదా? అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. కలెక్టర్ బదిలీ, ఎస్పీ సస్పెన్షన్‌లతోనే అంతా అయిపోలేదని, తెర వెనుక ఉన్న అసలు శక్తులు వారి కుట్రలను తెలుగులోకి తీసుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. వైసీపీ ఓటమి భయంతో ఎన్నడూ లేని విధంగా దాడులు చేయిస్తుందని, వాటిని నిలువరించటంలో ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డీజీపీ విఫలమయ్యారని చెప్పక తప్పదన్నారు. గొడవలు, కేసుల్లో ఇరికించి వాటిని బయట పడే వరకైనా నాయకులు, శ్రేణులను అంటిపెట్టుకోవటానికే సైకో ముఖ్యమంత్రి డైరెక్షన్‌లో ఎమ్మెల్యేలు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, కాసు మహేష్ రెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు తదితరులంతా ఈ విధ్వంస రచనకు దిగారన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ దాడులను ప్రోత్సహించలేదన్న ప్రత్తిపాటి మాచవరం మండలం పిన్నెల్లిలో వైసీపీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఆ గ్రామం రావణకాష్టంగా మారిందన్నారు. కుటుంబాలను వెలి వేయటం, చివరకు హైకోర్టు ఆదేశాలతో ఇటీవల వారంతా బిక్కుబిక్కుమంటూ గ్రామానికి రావటం, వైసీపీ రాక్షస పాలనకు నిదర్శనం అన్నారు. అలాంటి పిన్నెల్లి గ్రామంలో వైసీపీ నాయకుల ఇంట్లో నాటు బాంబులు దొరికితే పోలీసులు రహస్యంగా ఉంచాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. చివరకు బొల్లాపల్లిలో వైసీపీ మూకలు ఎస్‌ఐనే కొట్టినా దాచి పెట్టి ఎవ్వరిని కాపాడాలని చూస్తున్నారన్నారు. అందుకే ఎస్పీలు మారినా కిందిస్థాయిలో జగన్ భక్త డీఎస్పీలు, సీఐలు, ఎస్‌ఐల వల్ల పరిస్థితి మరింత చేయి దాటుతుందని ప్రత్తిపాటి మరింత ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్పీ, కలెక్టర్లతో పాటే ఈ యంత్రాంగాన్ని మొత్తం మారిస్తే తప్ప పల్నాడులో హింస అదుపులోకి వచ్చే పరిస్థితి లేదన్నారు. ముప్పాళ్ళ మండలం మాదలలో వైసీపీ నేత ఇళ్లల్లో పెట్రోల్ బాంబులు దొరికాయని, వాటిని ఎవరు తయారు చేస్తున్నారో పోలీసులు కనిపెట్టలేరా? ప్రశ్నించారు. వైసీపీ రౌడీ నాయకులతో నాటుబాంబులు, పెట్రోల్ బాంబులు తయారు చేస్తున్న వ్యక్తులను తక్షణమే అరెస్టు చేయాలని, పిన్నెల్లి, మాదలలో దొరికిన బాంబులు ఎక్కడి నుంచి వచ్చాయో స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. దాడులు, హింస ఆపలేని ఈ ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ కమిటీ మాత్రం ఎందుకు ఆపారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. వైసీపీ రౌడీ ఎమ్మెల్యేలను హౌస్ అరెస్టులు చేశామని చెపుతున్నారని, ఆ పని మొదటి రోజే చేసి ఉంటే ఈ అరాచకాలు జరిగి ఉండేవి కాదు కదా? అని ఆయన ప్రశ్నించారు.

వేసవి విజ్ఞాన శిబిరాన్ని వినియోగించుకోవాలి

రొంపిచర్ల, మే 16: వేసవి విజ్ఞాన శిబిరాన్ని వినియోగించుకోవాలని గ్రంథాలయ అధికారి వెంకటరావు గురువారం తెలిపారు. సంతగుడిపాడు శాఖా గ్రంథాలయంలో ఈ నెల 15వ తేదీ నుంచి జూన్ 7వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. విద్యార్థులు వేసిన సెలవులను సక్రమంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. రిటైర్డు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్‌లుగా సేవలు అందించాలని కోరారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట



స్ట్రాంగ్ రూంల వద్ద భద్రత పరిశీలిస్తున్న కలెక్టర్ శివ శంకర్

స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన కలెక్టర్

నరసరావుపేట, మే 16: నరసరావుపేట మండలం కాకాని జేఎన్‌టీయూ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూంల భద్రతను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శివ శంకర్ లోతేటి గురువారం పరిశీలించారు. భద్రత విషయంలో పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. నరసరావుపేట లోక్‌సభ, ఏడు అసెంబ్లీ స్థానాలకు సంబంధించిన ఈవీఎంలను కళాశాలలో భద్రపరిచారు. కౌంటింగ్‌ను కూడా ఇదే కళాశాలలో నిర్వహించనున్నారు.

అనుమానాస్పదస్థితిలో వలంటీర్ మృతి

● ఎన్నికల్లో టీడీపీకి అనుకూలంగా పనిచేశాడని వైసీపీ వర్గాలు మట్టుబెట్టినట్టు అనుమానాలు



మృతి చెందిన వలంటీర్ గోపి

శావల్యాపురం, మే 16: అనుమానాస్పద రీతిలో వలంటీర్ మృతి చెందిన సంఘటన గుంటూరు- కర్నూలు రహదారిపై పల్నాడు జిల్లా కృష్ణాపురం గ్రామసమీపంలో గురువారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు శావల్యాపురం మండలం వేల్పూరు పంచాయతీ పరిధిలోని గంటవారిపాలెం గ్రామంలోని పాముల కాలనీకి చెందిన గ్రామవలంటీర్ పులి గోపి (29) వ్యక్తిగత పనుల నిమిత్తం వినుకొండకు వెళ్ళి ద్విచక్ర వాహనంపై తిరిగి స్వగ్రామానికి వస్తున్నాడు. కృష్ణాపురం సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టిందో లేక ఎవరైనా దాడి చేశారో తెలియని రీతిలో రోడ్డుపై బోర్లాపడి ఉన్నాడు. అతడి కుడి మోకాలుపైన, తలపైన రక్తపు గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్‌ఐ చల్లా సురేష్ సంఘటనా స్థలాన్ని సందర్శించి ఆధారాలను సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులున్నారు. గోపి గంటవారిపాలెం గ్రామంలో వలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గోపి టీడీపీకి అనుకూలంగా వ్యవహరించాడు. పోలింగ్ రోజు ఓటు వేసేందుకు గోపీ, అతని కుటుంబసభ్యులు క్యూలైన్‌లో నిలబడి ఉండగా గ్రామానికి చెందిన వైసీపీ వర్గీయులు టీడీపీకి ఓటువేస్తే సాయంత్రానికి రక్తం కళ్ళ చూస్తామంటూ బెదిరించినట్లు సమాచారం. అనంతరం ఇలా అనుమానాస్పదంగా గోపి మృతిచెందడం చర్చనీయాంశంగా మారింది. మృతుని భార్య లక్ష్మి ఇచ్చి న ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనపై పోలీసులు లోతైన విచారణ చేపట్టాలని మృతుని కుటుంబసభ్యులు కోరారు.



కాకుమాను నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు జీవీ, మక్కెన

విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడికి నివాళి

వినుకొండటౌన్, మే 16: లయోలా ఉన్నత పాఠశాల విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు కాకుమాను నాగేశ్వరరావు సంస్మరణ సభను విష్ణుకుండినగర్‌లోని ఆయన నివాసం వద్ద గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లి కార్జునరావులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాగేశ్వరరావు మాస్టారు పూర్వ విద్యార్థులు ఆయన నుంచి క్రమశిక్షణ, సమయపాలన నేర్చుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో గంగినేని రాఘవ, పీవీ సురేష్, పూర్వ విద్యార్థులు కుటుంబసభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కొనియాడారు.

వినుకొండలో 90.22 శాతం పోలింగ్ నమోదు

● గత ఎన్నికల కన్నా 8శాతం పెరుగుదల

వినుకొండటౌన్, మే 16: నియోజకవర్గంలో రికార్డు స్థాయి పోలింగ్ నమోదైంది. ఓటర్లు రాత్రి వరకు పోలింగ్‌కేంద్రాల వద్ద బారులు తీరి వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో మొత్తం 2,64,559 మంది ఓటర్లు ఉండగా 299 పోలింగ్ బూత్‌ల ద్వారా 2,36,036 మంది ఓటు హక్కును వినియోగించుకోగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా 2560, హోంటు ఓటు ద్వారా 351మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 90.22 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వరద సుబ్బారావు తెలిపారు. ప్రధానంగా మహిళ ఓటర్లు ఉదయం 6గంటలకే పోలింగ్ బూత్‌ల వద్ద బారుల తీరి ఎండను సైతం లెక్కచేయకుండా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టణంలో ఎవరికి వారు గెలుపు తమదేనంటు పెద్ద మొత్తంలో బెట్టింగులు కాస్తున్నారు.

నేడు వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన

నరసరావుపేట టౌన్, మే 16: నరసరావుపేట పట్టణంలోని శ్రీరామపురం వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన శుక్రవారం నిర్వహిస్తామని అలయ కమిటీ కార్యవర్గ సభ్యుడు ఓలేటి రాజేంద్రప్రసాదు గురువారం తెలిపారు. 12మంది దంపతులు బ్రహ్మంగారి యజ్ఞం నిర్వహిస్తారన్నారు. ఉదయం 9గంటల నుంచి ఒంటిగంట వరకు యజ్ఞం జరుగుతుందన్నారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కార్యవర్గ సభ్యులు పెనుగొండ హనుమంతరావు, పి.వరప్రసాదరావు, కూనిశెట్టి మురళి విజ్ఞప్తి చేశారు.

డెంగీపై అవగాహన సదస్సు

నరసరావుపేట లీగల్, మే 16: ప్రపంచ డెంగీ దినోత్సవం సందర్భంగా గురువారం పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో డెంగీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ బీ రవి మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలను తొలగించటం ద్వారా దోమల వ్యాప్తిని, తద్వారా వచ్చే వ్యాధులైన మలేరియా, ఫైలేరియా, డెంగీ, చికెన్‌గున్యా, మెదడు వాపు లాంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉంటాయన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించి దోమ తెరలు వాడటం, పొడవాటి దుస్తులు ధరించటం, దోమల మందును వాడటం ద్వారా వ్యాధులను అరికట్టవచ్చన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆషాలు రవీంద్ర రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా రమణారావు నియామకం



నియామకపత్రాన్ని అందుకుంటున్న నక్క రమణారావు

వినుకొండ, మే 16: సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ పల్నాడు జిల్లా అధ్యక్షుడిగా న్యాయవాది నక్క రమణారావును నియమించారు. అదేవిధంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా వేల్పూరి శ్రీనివాసరావును నియమించారు. రాష్ట్ర అధికారి ప్రతినిధి వెనిదండు కోటేశ్వరరావు ఈ నియామకపత్రాలను వారికి అందించారు. ఈ సందర్భంగా న్యాయవాది నక్క రమణారావు మాట్లాడుతూ అందరికీ సామాజిక న్యాయం, ఆర్థిక న్యాయం సాధించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు.

వేసవి విజ్ఞాన శిబిరాన్ని వినియోగించుకోవాలి

రొంపిచర్ల, మే 16: వేసవి విజ్ఞాన శిబిరాన్ని వినియోగించుకోవాలని గ్రంథాలయ అధికారి వెంకటరావు గురువారం తెలిపారు. సంతగుడిపాడు శాఖా గ్రంథాలయంలో ఈ నెల 15వ తేదీ నుంచి జూన్ 7వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. విద్యార్థులు వేసవి సెలవులను సక్రమంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. రిటైర్డు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్‌లుగా సేవలు అందించాలని కోరారు.

ఎన్నికల హింస వెనుక వైసీపీ భారీ కుట్ర

మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, మే 16: పల్నాడు ప్రాంతంలో ఎన్నిల అనంతరం జరుగుతున్న హింస వెనుక అధికార వైసీపీ భారీ కుట్ర ఉన్నట్టు మాజీ మంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. గురువారం పట్టణంలోని తన నివాస గృహంలో విలేకరులతో మాట్లాడుతూ సమస్యాత్మక ప్రాంతాల్లో వైసీపీ ఇలాంటి కుట్రలకు పాల్పడవచ్చని, వారి చేతుల్లో పావులుగా మారి కొందరు పోలీసు అధికారులతో పెను ప్రమాదం పొంచి ఉందని తాము మొదటి నుంచి వాపోతున్నామని, అప్పుడే పట్టించుకొని ఉంటే పరిస్థితి ఇంతవరకు వచ్చేదా? అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. కలెక్టర్ బదిలీ, ఎస్పీ సస్పెన్షన్‌లతోనే అంతా అయిపోలేదని, తెర వెనుక ఉన్న అసలు శక్తులు వారి కుట్రలను తెలుగులోకి తీసుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. వైసీపీ ఓటమి భయంతో ఎన్నడూ లేని విధంగా దాడులు చేయిస్తుందని, వాటిని నిలువరించటంలో ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డీజీపీ విఫలమయ్యారని చెప్పక తప్పదన్నారు. గొడవలు, కేసుల్లో ఇరికించి వాటిని బయటపడే వరకైనా నాయకులు, శ్రేణులను అంటిపెట్టుకోవటానికే సైకో ముఖ్యమంత్రి డైరెక్షన్‌లో ఎమ్మెల్యేలు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, కాసు మహేష్‌రెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు తదితరులంతా ఈ విధ్వంస రచనకు దిగారన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ దాడులను ప్రోత్సహించలేదన్న ప్రత్తిపాటి మాచవరం మండలం పిన్నెల్లిలో వైసీపీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఆ గ్రామం రావణకాష్టంగా మారిందన్నారు. కుటుంబాలను వెలివేయటం, చివరకు హైకోర్టు ఆదేశాలతో ఇటీవల వారంతా బిక్కుబిక్కుమంటూ గ్రామానికి రావటం, వైసీపీ రాక్షస పాలనకు నిదర్శనం అన్నారు. అలాంటి పిన్నెల్లి గ్రామంలో వైసీపీ నాయకుల ఇంట్లో నాటు బాంబులు దొరికితే పోలీసులు రహస్యంగా ఉంచాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. చివరకు బొల్లాపల్లిలో వైసీపీ మూకలు ఎస్‌ఐనే కొట్టినా దాచి పెట్టి ఎవ్వరిని కాపాడాలని చూస్తున్నారన్నారు. అందుకే ఎస్పీలు మారినా కిందిస్థాయిలో జగన్ భక్త డీఎస్పీలు, సీఐలు, ఎస్‌ఐల వల్ల పరిస్థితి మరింత చేయి దాటుతుందని ప్రత్తిపాటి మరింత ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్పీ, కలెక్టర్లతో పాటే ఈ యంత్రాంగాన్ని మొత్తం మారిస్తే తప్ప పల్నాడులో హింస అదుపులోకి వచ్చే పరిస్థితి లేదన్నారు. ముప్పాళ్ళ మండలం మాదలలో వైసీపీ నేత ఇళ్లల్లో పెట్రోల్ బాంబులు దొరికాయని, వాటిని ఎవరు తయారు చేస్తున్నారో పోలీసులు కనిపెట్టలేరా? ప్రశ్నించారు. వైసీపీ రౌడీ నాయకులతో నాటుబాంబులు, పెట్రోల్ బాంబులు తయారు చేస్తున్న వ్యక్తులను తక్షణమే అరెస్టు చేయాలని, పిన్నెల్లి, మాదలలో దొరికిన బాంబులు ఎక్కడి నుంచి వచ్చాయో స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. దాడులు, హింస ఆపలేని ఈ ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ కమిటీ మాత్రం ఎందుకు ఆపారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. వైసీపీ రౌడీ ఎమ్మెల్యేలను హౌస్ అరెస్టులు చేశామని చెపుతున్నారని, ఆ పని మొదటి రోజే చేసి ఉంటే ఈ అరాచకాలు జరిగి ఉండేవి కాదు కదా? అని ఆయన ప్రశ్నించారు.

క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

● రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ అర్జునరావు



వంకాయలపాడు ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సినేషన్‌ను పరిశీలిస్తున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ అర్జునరావు

యడ్లపాడు, మే 16: క్షయవ్యాధి నిర్మూలనకు వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ అర్జునరావు తెలిపారు. యడ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పల్నాడు జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ బి.గీతాంజలితో కలసి ఆయన గురువారం సందర్శించారు. ముందుగా ఆరోగ్య కేంద్రంలోని అన్ని రకాల వ్యాక్సిన్ నిల్వలు ఉన్నాయా లేదా పరిశీలించారు. ఆరోగ్య సిబ్బందితో సమావేశమై మండలంలో క్షయవ్యాధితో బాధపడుతున్న వారి సంఖ్య, గతంలో వ్యాధిబారిన పడి కోలుకున్న వారి వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు. బీసీజీ వ్యాక్సినేషన్ విజయవంతం చేసేందుకు తీసుకోవలసి అంశాలపై చర్చించి పలు సూచనలు సలహాలు అందించారు. ముఖ్యంగా 60ఏళ్ళు పైబడిన పెద్దలందరికీ, ఐదేళ్ళలో క్షయ వ్యాధికి గురైనవారు, క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబీకులకు, మధుమేహం ఉన్నవారు, బీఎంఐ ఉండవలసిన దానికన్నా తక్కువ ఉన్నవారికి బీసీజీ వ్యాక్సిన్ తప్పక వేయాలన్నారు. 2025 నాటికి క్షయవ్యాధిని పూర్తిగా నిర్మూలించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అందుకు అనుగుణంగా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళుతున్నట్లు వివరించారు. జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి బి గీతాంజలి యడ్లపాడు మండలంలో ప్రస్తుతం 15మంది క్షయ వ్యాధితో బాధపడుతున్నారన్నారు. గతంలో వ్యాధిబారిన పడి కోలుకున్న వారు సుమారు 40మంది వరకు ఉన్నారన్నారు. మండలంలో 464 మంది బీసీజీ వ్యాక్సిన్ వేయించుకునేందుకు తమ అంగీకారాన్ని తెలిపారని, వారందరికి ఆయా గ్రామ ఆరోగ్య కేంద్రాల వద్ద వ్యాక్సిన్ వేయడం జరుగుతున్నదని వివరించారు. అనంతరం వంకాయలపాడులోని ఆరోగ్య కేంద్రంను సందర్శించి బీసీజీ వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని పరిశీలించారు. అక్కడి వారికి బీసీజీ వ్యాక్సిన్ ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ప్రభాకరరావు, డాక్టర్ భరద్వాజ్, సీహెచ్‌వో పున్నారావు, సూపర్‌వైజర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



శావల్యాపురంలో టీకాల ప్రక్రియను పరిశీలిస్తున్న రాష్ట్ర పరిశీలకులు హసీనా

సీహెచ్‌ఐ జేడీ పరిశీలన

శావల్యాపురం, మే 16: క్షయవ్యాధిని నిర్మూలించేందుకు అడల్ట్ బీసీజీ టీకా లు సురక్షితమైనవని, భవిష్యత్తులో క్షయవ్యాధి నుంచి విముక్తిని పొందేందుకు 60 ఏళ్ళు పైబడిన వృద్ధులంతా తప్పకుండా టీకాలు వేయించుకోవాలని సీహెచ్‌ఐ జేడీ డాక్టర్ అర్జునరావు అన్నారు. మండలంలోని 11 సచివాలయాల్లో అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వం సూచించిన 6 అర్హతలున్నవారికి టీకాలు వేశారు. శావల్యాపురంలో జరుగుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సీహెచ్‌ఐ జేడీ డాక్టర్ అర్జునరావు, అనంతరం రాష్ట్ర టీకాల పరిశీలకులు డాక్టర్ హసీనాలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ 60 ఏళ్ళు పైబడిన వృద్ధులు, 18ఏళ్ళు పైబడిన మధుమేహ బాధితులకు, ఐదేళ్ళలోపు క్షయవ్యాధికి గురైనవారికి, పొగతాగేవారికి టీకాలు వేస్తారని, టీకాలు వేయించుకోవడం ద్వారా భవిష్యత్తులో క్షయ రాకుండా అరికట్టవచ్చన్నారు. టీకాలు వేసే విధానంపై వైద్యసిబ్బందికి సూచనలు అందజేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారి రాధాకృష్ణన్ మాట్లాడుతూ మండలంలో మొత్తం 3వేల మందిని టీకాలకు అర్హులుగా గుర్తించామని, మొదటివిడతగా 600మందికి టీకాలు వేశామని, ఇప్పటి నుంచి ప్రతి గురువారం టీకాల కార్యక్రమం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ గీతాంజలి, జిల్లా టీబీ యూనిట్ అధికారి మురళీకృష్ణ, సూపర్‌వైజర్ ఏడుకొండలు, ఎంఎల్‌హెచ్‌పీ పృధ్వీరాణి, ఏఎన్ఎంలు నాగలక్ష్మి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

వ్యాక్సినేషన్‌ను పరిశీలించిన డీఎం అండ్ హెచ్‌వో

రొంపిచర్ల, మే 16: మండలంలోని రెడ్డిపాలెంలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ రవి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సిబ్బందితో మాట్లాడారు. కార్యక్రమంలో వైద్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



రెడ్డిపాలెంలో సిబ్బందితో మాట్లాడుతున్న డీఎం అండ్ హెచ్‌వో రవి

చెరువు భూముల్లో అనధికారిక ప్లాట్లు

● చక్రం తిప్పిన వైసీపీ నాయకుడు

● సెంటున్నర చొప్పున 248ప్లాట్లు

● ఒక్కొక్క ప్లాటు రూ.10వేల నుంచి రూ.30వేలకు విక్రయం

● చోద్యం చూస్తున్న అధికారులు



వంకాయలపాడు చెరువు భూముల్లో వేసిన అనధికార ప్లాట్లు



సొలస గ్రామస్థులకు విక్రయించిన ప్లాట్లలో ఇళ్లు నిర్మించుకుంటున్న కొనుగోలుదారులు

యడ్లపాడు, మే 16: అధికారపార్టీ నాయకుల ధన దాహానికి అంతులేకుండా పోయింది. తాము చేసే పనులతో ఎదుటి వారికి ఎలాంటి ఇబ్బంది కలిగినా పరవాలేదు.. తమకు మాత్రం మేలు కలిగితే ఎలాంటి చట్ట విరుద్ధ కార్యక్రమమైనా చేసేందుకు వెనుకాడడం లేదు. అధికారపార్టీ నాయకుల అండతోపాటు అధికారులు ప్రేక్షకపాత్ర వహిస్తుండడంతో వీరి దందాకు అంతులేకుండాపోతోంది. మండలంలోని వంకాయలపాడు గ్రామ పరిధిలో తాజాగా వెలుగుచూసిన చెరువు భూములను ప్లాట్లుగా విక్రయించడం అందుకు ఉదాహరణగా నిలుస్తోంది.

వివరాలలోకి వెళితే..

వంకాయలపాడు గ్రామానికి దక్షిణం వైపున మాలపల్లెకు ఆనుకుని సర్వే నం.192లో సుమారు ఐదెకరాల చెరువు భూములు ఉన్నాయి. వైసీపీకి చెందిన ఓ ముస్లిం నాయకుడు సదరు చెరువు భూములను ప్లాట్లుగా విభజించి పేదలకు పంచుతానంటూ కొద్ది రోజులు పార్టీలోని నాయకులను, గ్రామస్థులను నమ్మించాడు. ఒకటిన్నర శెంట్లు చొప్పున 248 ప్లాట్లతో లేఅవుట్‌ను అనధికారికంగా తయారుచేయించాడు. ప్లాట్లకు హద్దురాళ్ళను ఏర్పాటుచేయించాడు. ఒక్కో ప్లాటుకు రూ.10వేలు ధర నిర్ణయించి గ్రామంలోని వారికి కొన్ని ప్లాట్లను కేటాయించాడు. అయితే గ్రామస్థులకు విక్రయిస్తే ప్లాటుకు రూ.10వేలు మాత్రమే వస్తున్నాయని, బయటి వారికి విక్రయిస్తే మరింత మొత్తం రాబట్టుకోవచ్చన్న ఆలోచన వచ్చిన సదరు నాయకుడు బయటి గ్రామాల వారికి విక్రయించేందుకు నిర్ణయించుకున్నాడు. స్థానిక కాలనీకి చెందిన ఓ మహిళ ద్వారా సొలస గ్రామంలో వారి బంధువులకు సగానికి పైగా ప్లాట్లను విక్రయించి సొమ్ముచేసుకున్నాడు. ఒక్కో ప్లాటును రూ.15 వేల నుంచి 30వేలకు విక్రయించినట్లు కొనుగోలుదారులు బహిరంగంగానే చెబుతున్నారు. తమకు కేటాయించకుండా బయటి గ్రామాల వారికి విక్రయించిన విషయం తెలుసుకున్న సొంతపార్టీవారే సదరు నాయకుడిపై తమ అక్కసు వెళ్ళగక్కుతూ, కారాలు మిరియాలునూరుతున్నారు. చెరువు భూముల్లో ప్లాట్లు వేసి విక్రయిస్తున్నా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి చెరువు భూములు ఆక్రమణకు గురికాకుండా చూడాల్సిన స్థానిక వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి చూసీచూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికే ప్లాట్లను కొనుగోలు చేసిన వారిలో ఒకరిద్దరు ఇళ్ళ నిర్మాణాలను కూడా చేపట్టారు. ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకుని తగిన చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.



వంకాయలపాడు చెరువు భూమి లేఅవుట్

విచారించి చర్యలు తీసుకుంటా: తహసీల్దార్ అప్రిపున్నీసాబేగం

వంకాయలపాడు చెరువు భూముల్లో ప్లాట్లు వేసి అమ్ముకుంటున్న విషయం తన దృష్టికి రాలేదని విచారించి చర్యలు తీసుకుంటాం. చెరువు భూములు విక్రయించినా, కొనుగోలుచేసినా అవి చెల్లవని, ప్రజలు గమనించి మోసపోకుండా జాగ్రత్త వహించాలని హెచ్చరించారు.

బలైన.. బలగం

● రాజకీయ గొడవల్లో జ్వలించిన జూలకల్లు వ్యథ

● హత్యలు, అల్లర్లతో జైళ్లపాలైన భర్తలు

● వ్యవసాయ కూలీలుగా మారిన భార్యలు

● తండ్రులు తిరిగి వచ్చే లోపు తలో దిక్కయిన పిల్లలు

● బాధిత కుటుంబాల్లో ఒక్కొక్కరిది ఒక్కో కథ

ఇదేలే తరతరాల చరితం.. జ్వలించే జీవితాల కథనం.. పగేమో ప్రాణమయ్యేనా.. ప్రేమలే దూరమయ్యేనా.. అన్నాడు సినీ కవి. ఎన్నికల తర్వాత పల్నాడులోని పల్లెటూళ్లలో ఆరని మారణ హోమానికి ఈ మాటలు దర్పణం పడుతున్నాయి. ప్రశాంతంగా ఉన్న పల్నాడులో రగిలిన రాజకీయ చిచ్చు ఊర్లను తగలబెట్టేస్తుంది. ఇది ఏ ఒక్క ఊరికో పరిమితం కాలేదు. చిన్నగా అంతటా వ్యాప్తి చెందుతోంది. బాధితులు, బాధ్యులు అందరూ ఇరుగు పొరుగు వారే. చిన్ననాటి నుంచి ఒక్క చోట పెరిగిన వారే. ఊరిలోని సరదాలు.. సంబరాల్లో పాలుపంచుకున్నవారే. బంతుల్లో ఒకరి పక్క ఒకరు కూర్చొని విందు ఆరగించినవారే. ఇప్పుడు వాళ్లే పాతవన్నీ మరచి ఒళ్ళు తూట్లుపడేలా కొట్టుకుంటున్నారు. తలలు పగులుతున్నా వెనక్కు తగ్గబోమంటున్నారు. రక్తం ఏరులై పారుతున్నా కరుణాకటాక్షం చూపమంటున్నారు. గొడవలకు కాళ్లు దువ్వు తున్న అన్నలారా ఈ కథనం ఒక్కసారి చదవండి.

గుంటూరు సిటీ, మే 16: రాజకీయ కక్షతో రగిలి పోతున్న పల్నాడు పల్లెలను చూస్తుంటే ముప్పై ఐదేళ్ల ఏళ్ల క్రితం నాటి జూలకల్లు (పిడుగురాళ్ల మండలం) గుర్తుకొస్తుంది. సుమారు ఐదువేల మంది జనాభా ఉన్న చిన్న పల్లెటూరు. అందరూ చదవరులే. కులాలు అనేకమున్నా అందరిదీ ఒకే మాట. భిన్నత్వంలో ఏకత్వం వారి సొంతం. అంత మాత్రమే కాదు ఆ ఊరికి రాజకీయ చైతన్యం ఎక్కువ. విప్లవ భావాలు.. కమ్యూనిజం ఆనవాళ్లు. చిన్నా పెద్దా అన్న పట్టింపు పెద్దగా లేదు. నక్సల్బరీ యోధుడు చారు మజుందార్ మొట్టమొదట వచ్చిన ఆంధ్రాలోని పల్లెటూరది. పాడి పంటలు ఐశ్వర్యంతో తులతూగే వైభోగం. అక్కడ అప్పట్లో జరిగిన ఎన్నికల వల్ల చిన్న గొడవ జరిగింది. గొడవంతా మొదట ఒక సామాజిక వర్గానికి చెందినదే. అరుచుకున్నారు.. తిట్టుకున్నారు.. కొట్టుకున్నారు. అంతటితో ఆగిందిలే అనుకునే లోపు అది కాస్తా కులాల మధ్య కార్చిచ్చులా మారింది. చినికి చినికి గాలి వానలా మారి ఫ్యాక్షన్‌గా రూపాంతరం చెందింది. నువ్వా.. నేనా అనే వరకు వెళ్లిన ఆ గొడవల్లో సొంత అన్నలే చెల్లెళ్ల మాంగల్యాలను తెంపేశారు. తన మన తేడా లేకుండా హత్యలకు పాల్పడ్డారు. ఏ ఇంట చూసినా సౌభాగ్యం దూరమైన మహిళలే. ఆరోజు మొదలైన ఫ్యాక్షన్ చిచ్చు సుమారు రెండు దశాబ్దాల పాటు రగులుతూనే ఉంది. ఊర్లోని పురుషులందరిపై హత్య కేసులు నమోదయ్యాయి. పోలీసులు నిందితులను అరెస్టు చేసేందుకు ఊరి లోకి వచ్చారు. వారి నుంచి తప్పించుకునేందుకు పురుషులు భార్యా, బిడ్డలను వదిలి సుదూర ప్రాంతాలకు వెళ్లిపోయారు. ఎక్కడున్నారో ఎవరికీ అంతు పట్టలేదు. హైదరాబాద్, ముంబై వంటి పట్టణాలకు వెళ్లి పొట్ట కూటికోసం ముప్పై ఎకరాల భూములున్న ఆసాములు సైతం రోజు వారీ కూలీలుగా మారారు. భార్యా బిడ్డలకు దూరమై నరకయాతన అనుభవించారు. గ్రామాల్లో ఉన్న పొలాలు కొన్ని ఏళ్ల పాటు సాగు చేసేవారు లేక బీడుగా మారిపోయాయి. వేలాది ఎకరాల కొద్ది పొలం సాగు చేసే నాథుడు లేక, పెట్టుబడి పెట్టే పరిస్థితులు లేక అడవులుగా మారింది. పచ్చని పంటలతో కళకళ లాడిన పల్లెటూరు కరువు బారిన పడింది. ఇళ్లలో ఉన్న మహిళలు కుటుంబ పోషణకర్తలుగా మారాల్సి వచ్చింది. అప్పటివరకు గడప దాటని మహిళలు పిల్లాపాపలతో వ్యవసాయ కూలీలుగా మారిపో యారు. కొంతమంది పాడినాధారం చేసుకుని బిడ్డలను బతికించుకు న్నారు. మరి కొంతమంది పిల్లలతోనే వ్యవసాయం చేయించారు. కొద్ది రోజులకు ఇళ్లకు తిరిగివచ్చిన భర్తలను పోలీసులు అరెస్టు చేశారు. హత్య కేసులు ప్రత్యక్ష ప్రమేయం ఉన్న వారందరినీ జైలుకు పంపారు. ఈ కేసుల నుంచి బయట పడేందుకు రైతులు పొలాలను అతి తక్కువ ధరకు అమ్ముకున్నారు. అయినా శిక్షలు పడటంతో చాలామంది జీవిత ఖైదు అనుభవించారు.కొందరు జైలు లోనే మరణించారు. ఆనాడు నడికారు వయసులో ఉండి గొడవల్లో పాలు పొందిన వారు వృద్ధాప్యంలో బయటకు వచ్చారు. వాళ్ళు జైలు నుంచి బయటకు వచ్చేటప్పటికి పిల్లలు రెక్కలొచ్చిన పక్షుల్లా తలా ఒకచోటికి వెళ్లిపోయారు. చదువుకోవాల్సిన వయస్సులో కుటుంబ పోషణ భారం మీద పడటంతో కొందరు వ్యవసాయ దారులుగా, కొందరు కూలీలుగా స్థిరపడిపోయారు. తండ్రుల ఆవేశానికి పిల్లల తరం భయంకరమైన శిక్షణ అనుభవించింది. ఈనాటికీ నాటి చేదు గుర్తులు ఆ గ్రామంలో కనపడతాయి. ప్రస్తుతం పల్నాడు పల్లెలను చూస్తుంటే ఛిద్రమైన జూలకల్లు జీవనచిత్రం కళ్ళ ముందు కనపడుతుంది.

వ్యవసాయ యంత్రాలనూ దోచేశారు

● అద్దెకివ్వాల్సిన వాటిని సొంతానికి వాడకం

● వైసీపీ నేతల ఇళ్ళకే పరిమితమైన సామగ్రి

● బయటకు పొక్కకుండా అధికారులపై ఒత్తిళ్లు

శావల్యాపురం, మే 16: రైతులకు వ్యవసాయ అవసరాల నిమిత్తం ప్రభుత్వం రాయితీలపై యంత్ర పరికరాలను అందిస్తే గ్రామాల్లో వైసీపీ నాయకులు వాటిని సొంతానికి వాడేసుకొంటున్నారు. యంత్ర పరికరాలను గ్రామాల్లోని రైతుభరోసా కేంద్రాల్లో ఉంచి రైతులకు అద్దెలకిచ్చి వచ్చే సొమ్ముతో యంత్ర పరికరాల కొనుగోలు నిమిత్తం బ్యాంకుల్లో తీసుకొన్న రుణాన్ని చెల్లించమని ప్రభుత్వం సూచిస్తే వైసీపీ నాయకులు రాయితీలను మింగేసి బ్యాంకుల్లో మిగిలిన రుణాన్ని కిస్తీలవారీగా చెల్లిస్తూ యంత్రపరికరాలను సొంతం చేసుకొన్నారు. క్లస్టర్ హైరింగ్ సెంటర్ల ద్వారా ప్రభుత్వం మండలంలోని 11 సచివాలయాల పరిధిలో ఒక్కో సచివాలయానికి ఐదుగురు రైతులను కలిపి రైతుమిత్ర గ్రూపులుగా తయారుచేసి ఆయా గ్రూపులకు ట్రాక్టర్‌లు, ట్రాలీలు, రోటావేటర్‌లు, గుంటక బ్లేళ్ళు, సీడ్స్ డ్రిల్స్, తైవాన్ స్ప్రేయర్లు, కల్టివేటర్లు తదితర పరికరాలను రాయితీలపై అందించింది. పరికరాల కొనుగోలుకు రైతుమిత్ర గ్రూపులకు బ్యాంకుల్లో రుణాలు మంజూరు చేయించింది. దానిలో 40శాతం ప్రభుత్వమిచ్చే రాయితీపోను మిగిలిన మొత్తాన్ని పరికరాలకు వచ్చే అద్దె సొమ్మును కిస్తీల వారీగా రైతుమిత్ర గ్రూపుల సభ్యులు చెల్లించేలా ప్రణాళికలు రూపొందించింది. కానీ రైతుమిత్ర గ్రూపుల్లో అందరూ వైసీపీవారే ఉండడంతో యంత్రపరికరాలు రైతుభరోసా కేంద్రాల్లో ఉంచకుండా వారి ఇళ్లకే పరిమితం చేసుకున్నారు. వ్యవసాయశాఖ అధికారులు, వీఏఏలను ఒత్తిడి చేసి విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్తలు పాటించారు. అధికారపార్టీ కావడంతో అధికారులు కూడా దానిపై ప్రచారం చేయకుండా వదిలేయడంతో ప్రభుత్వం ఎంచుకొన్న లక్ష్యం పూర్తిస్థాయిలో నీరుగారిపోయింది.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి

చిలకలూరిపేట, మే 16: చిలకలూరిపేట - మార్టూరు మధ్య తాతపూడి గ్రామానికి సమీపంలో జాతీయ రహదారిపై ఉన్న వంతెన సమీపంలో జరిగిన రోడ్డులో ప్రమాదంలో సుమారు 25 సంవత్సరాల వయస్సు ఉన్న గుర్తు తెలియని యువకుడు రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. అతని చేతి మీదుగా గుర్తు తెలియని వాహనం వెళ్ళటంతో చెయ్యి నుజ్జునుజ్జయింది. వెంటనే అతడిని 108 అంబులెన్స్‌లో చిలకలూరిపేట ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతూ అతడు మృతి చెందాడు. ఆచూకీ తెలిసిన వారు చిలకలూరిపేట రూరల్ ఎస్‌ఐ జీ రవికృష్ణ, సెల్: 9440900880కు సంప్రదించాలని కోరారు.

ఆలయ భూముల విషయంలో ఘర్షణ

● ఏడుగురికి గాయాలు .. ఆస్పత్రికి తరలింపు

రెంటచింతల, మే 16: ఆలయ భూముల సాగు విషయమై రెంటచింతల మండలం, పాలువాయి గ్రామంలో గురువారం జరిగిన ఘర్షణలో ఏడుగురికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని ఆలయాలకు సంబంధించిన భూములు సాగు చేసుకునే విషయంలో ఒకే సామాజికవర్గంకు చెందిన వారి మధ్యన వివాదం తలెత్తింది. ఈ ఘర్షణలో తురకా లింగమ్మ, వెంకటేశ్వర్లు, వేముల బాలయ్య, నాగరాజు, ప్రత్యర్థి వర్గంకు చెందిన దేరంగుల సాంబశివరావు, వీరస్వామి, శ్రీనులకు గాయాల య్యాయి. వీరిని 108 అంబులెన్స్ ద్వారా గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఎస్‌ఐ ఆంజనేయులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.